


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక : 270 | కర్నూలు | ఆదివారం 02- 11 - 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## ఇదెక్కడి న్యాయం?.. ట్రంప్‌పై విరుచుకుపడ్డ కమలా హారిస్

అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో ధ్వజమెతతారు.



అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో ధ్వజమెతతారు. అధ్యక్ష భవనం వైట్‌హౌజ్‌లో భారీ వ్యయంతో బాల్‌రూమ్ నిర్మించాలన్న ప్రణాళికను ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. మిగతా 2లో

## ఉషకు మతం మారే యోచన లేదు : జేడీ వాన్స్

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన సతీమణి ఉష వాన్స్ మతం గురించి చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం రేగింది.



వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన సతీమణి ఉష వాన్స్ మతం గురించి చేసిన వ్యాఖ్యలపై పెను దుమారం రేగింది. దీంతో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. తన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలు రోత పుట్టిస్తున్నాయన్నారు. మిగతా 2లో

## కూటమి నేతల తీరు చూసి ప్రజలు ఛీకొడుతున్నారు.



- మంత్రి అచ్చెన్నాయుడుకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు.
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు.
- రైతుల సమస్యలపై చర్చించేందుకు చంద్రబాబు, అచ్చెన్నాయుడు సిద్ధమా? అని ప్రశ్నించారు

మంత్రి అచ్చెన్నాయుడుకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. మిగతా 2లో

తిరువూరు పంచాయితీపై సీఎం సీరియస్

ఇక వారంలో ఒక రోజు కార్యాలయానికి వస్తా

లండన్ నుంచి రాగానే పార్టీ కమిటీలు వేస్తా

పార్టీ ఆఫీసులో 4 గంటలు.. నేతలతో సుదీర్ఘ చర్చ

ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం వల్లే ఈ ఘోరం జరిగిందని వ్యాఖ్య

ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

పోలీసులకు ముందే సమాచారం ఇచ్చి ఉంటే ప్రాణనష్టం ఉండేది కాదన్న సీఎం

సత్యసాయి జిల్లా సభలో మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటింపు

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ ఘటనపై స్పందించిన చంద్రబాబు

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు.

అంతపెద్ద తుపానులో ఎక్కువ ప్రాణనష్టం లేకుండా చూశాం... కానీ

# భారీ ప్రాణ నష్టం జరిగింది

**పార్టీ అండ లేకుండా నెగ్గగలరా**

**కాశీబుగ్గ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం**


**ఆ ఇద్దరినీ క్రమశిక్షణ కమిటీ ముందుకు పిలవండి**

**విడివిడిగా వివరణ తీసుకుని నాకు నివేదిక ఇవ్వండి**

**లండన్ నుంచి వచ్చాక ఇద్దరితో మాట్లాడతా**

**విభేదాలు కొలిక్కిరాకుంటే కఠిన చర్యలే**

పార్టీ శ్రేణులను సుశిక్షితులుగా తయారు చేయడంపై దృష్టి సారించాలి. రాజకీయాల్లోకి రావడం అంటే కేవలం డబ్బు సంపాదన కోసమేనన్న ఆలోచనను తుడిచివేయాలి



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ దుర్ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మిగతా 2లో

## కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసింది

కాశీబుగ్గ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

భక్తుల మరణం అత్యంత విషాదకరం

శ్రీకాకుళం జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది.

కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందారు.

మృతుల్లో 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

క్షతగ్రాతులని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.



భక్తుల మరణం అత్యంత విషాదకరం శ్రీకాకుళం జిల్లాలో పెను విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందారు. మృతుల్లో 9 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రాతులని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. కార్తీక మాసంలో వచ్చే ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. ఫస్ట్ ఫ్లోర్‌లోని స్వామివారి దర్శనం కోసం మెట్లు ఎక్కుతుండగా మిగతా 2లో

## ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా విజయోత్సవాలు



- తెలంగాణ రైజింగ్‌తో పాటు తెలంగాణ ఆవిర్భావం, అభివృద్ధి అంశాలు కలగలిపి ఒక సమగ్ర ప్రణాళికతో ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణపై ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## తెలుగువారి ఆత్మగౌరవంకోసం అలుపెరగని పోరాటం చేశారాయన

**బాబుది చారిత్రక తప్పిదం..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అదే సమయంలో కూటమి ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేశారు. మిగతా 2లో

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**సీఎం సహాయనిధి పేదలకు వరం : హెూం మంత్రి**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో ఘోర ప్రమాదం

మెట్ల మార్గంలో రెయిలింగ్ విరిగిపడటంతో జరిగిన దుర్ఘటన

సమగ్ర విచారణకు, సహాయక చర్యలకు హెూంమంత్రి అనిత ఆదేశం



సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం లాంటిదని ఆంధ్రప్రదేశ్ హెూం శాఖ మంత్రి అనిత వంగలపూడి అన్నారు. మిగతా 2లో

## కేసీఆర్ కుటుంబం నుంచి ఎన్ని కోట్లు కక్కించారు?



- అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు
- ఎన్నికల సందర్భంగా అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని అది అభయస్తం కాదు భస్మాసుర హస్తం అని ఎద్దేవా చేశారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం మిగతా 2లో

అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు గులాబి పార్టీలో చేరారు.

పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్.

వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు.

శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు.

మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు

ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు.

ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు

# ఇప్పుడు వచ్చారు

**కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారు: కేటీఆర్**

**రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదు**

**ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు**



ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## కంటితుడుపు చర్యలు కాదు.. రైతులను కష్టకాలంలో ఆదుకోవాలి




- కన్నీళ్లు తుడవాల్సిన ప్రభుత్వం కంటితుడుపు చర్యలతో కాలం గడుపుతోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనివ్వమని ఎమ్మెల్యే హెచ్చరించారు.

కన్నీళ్లు తుడవాల్సిన ప్రభుత్వం కంటితుడుపు చర్యలతో కాలం గడుపుతోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే మిగతా 2లో

## ఇదెక్కడి న్యాయం?.. ట్రంప్‌పై విరుచుకుపడ్డ కమలా హారిస్

పిల్లల ప్రాణాలకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోని ఈ చర్యను అసహ్యకరమైందిగా పేర్కొంటూ ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. జాన్ స్టీవర్ట్ నిర్వహించిన ది విక్లీ షో పోడ్‌కాస్ట్‌లో పాల్గొన్న హారిస్ ఈ అంశంపై మాట్లాడుతూ ఊగిపోయారు. "ఆ మనిషి తన ధనిక మిత్రుల కోసమే బాల్‌రూమ్ నిర్మిలించాలనుకుంటున్నారు. ప్రభుత్వం షట్‌డౌన్ సమయంలో తీసుకోవాల్సిన నిర్ణయమేనా ఇది?. అసలు ఆ మనిషి ప్రజల గురించి పట్టించుకోరా? సిగ్గుందా??.. అమెరికాలో పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార సహాయం నిలిచిపోయే పరిస్థితిలో ఉంది. ఆకలితో మరణాలు సంభవించే పరిస్థితి నెలకొంది. మరి ఆ చిన్నారుల పరిస్థితి ఏంటి?.. వాళ్ల గురించి ఆ మనిషి కనీసం ఆలోచించరా? అంటూ ఆగ్రహంతో కమలా హారిస్ ఊగిపోయారు. వ్యవస్థను కదిలించడం వేరు, దాన్ని నాశనం చేయడం వేరు. ప్రజలు ఆకలితో బాధపడుతున్న సమయంలో ఈ విధమైన ప్రాజెక్టులు అసహ్యకరమైనవి అని అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లలు ఆకలితో బాధపడుతున్న సమయంలో స్నాప్ బెనిఫిట్స్ ముగియబోతున్నాయి. కానీ అధ్యక్షుడు బాల్‌రూమ్ నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు. ఇది అమానవీయం అని కమలా హారిస్ తేల్చేశారు. స్నాప్ అంటే ఇది అమెరికా ప్రభుత్వం నిర్వహించే ఆహార సహాయ కార్యక్రమం, దీని ద్వారా అర్హత కలిగిన పేద కుటుంబాలకు ఫుడ్ స్టాంప్స్ లేదంటే కార్డుల ద్వారా నెలకు కొన్ని డాలర్లు అందిస్తారు. ఈ డబ్బుతో వారు ఆహార పదార్థాలు కొనుగోలు చేయగలుగుతారు.ఇదిలా ఉంటే.. వైట్‌హౌజ్‌లోని ఈస్ట్ వింగ్‌లోని భాగాన్ని కూల్చేసి అత్యాధునికంగా బాల్‌రూమ్‌ను నిర్మించే ప్రయత్నంలో ట్రంప్ ఉన్నారు. ఈ ప్రాజెక్టుకు 300 మిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని అంచనా. అయితే.. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తిగా ప్రైవేట్ విరాళాలతోనే కట్టబతున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. అయినప్పటికీ విమర్శలు మాత్రం ఆగడం లేదు. డెమోక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య హెల్త్ ఇన్సురెన్స్ సబ్సిడీ, ఫారిన్‌ఎయిడ్.. ఇతరత్రా ఫెడరల్ బడ్జెట్ విషయంలో మనీ బిల్లులపై సెనేట్‌లో ఏకాభిప్రాయం(13 సార్లు ఓటింగ్ జరిగినా) కుదరలేదు.దీంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంటే.. జీతం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులు పని చేయాల్సిన పరిస్థితి అన్నమాట. దీంతో ఫుడ్ బెనిఫిట్స్, మిలిటరీ పే, ఇతర సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నేటితో షట్‌డౌన్ 31వ రోజుకి చేరుకుంది. పోలిమార్కెట్ బెట్టింగ్ అంచనాల ప్రకారం, నవంబర్ 16 తర్వాతే షట్‌డౌన్ ముగిసే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

## ఉషకు మతం మారే యోచన లేదు : జేడీ వాన్స్

తన మతాంతర వివాహం తన వ్యక్తిగత విషయమని, అయినప్పటికీ తాను పబ్లిక్ ఫిగర్‌ను కావడం వల్ల విమర్శలను పట్టించుకోకుండా ఉండలేనని తెలిపారు.ఉష క్రిస్టియన్ మతస్థురాలు కాదని, మతం మారే యోచన లేదని స్పష్టం చేశారు. జేడీ వాన్స్ ఇటీవల మిసిసిపిలో టర్నింగ్ పాయింట్ యూఎస్‌ఏ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందువుగా ఉన్న తన భార్య ఏదో ఒకరోజు క్రైస్తవంలోకి మారొచ్చని వ్యాఖ్యానించారు. దీనిపై విమర్శలు వచ్చాయి.

## కూటమి నేతల తీరు చూసి ప్రజలు ఛీకొడుతున్నారు.

అలాగే, రైతుల సమస్యలపై చర్చించేందుకు చంద్రబాబు, అచ్చెన్నాయుడు సిద్ధమా? అని ప్రశ్నించారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్సార్‌సీపీ హయాంలో ఆర్‌బీకే వ్యవస్థ ద్వారా రైతులకు వైఎస్ జగన్ అండగా నిలిచారు. వైఎస్ జగన్ తెచ్చిన వ్యవస్థలను చంద్రబాబు కుట్రపూరితంగా నిర్వీర్యం చేశారు. చంద్రబాబు మాటలను నమ్మి ప్రజలు, రైతులు మోసపోయారు. కూటమి నేతల తీరు చూసి ప్రజలు ఛీకొడుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం. అసెంబ్లీ సాక్షిగా కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులే విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు సమస్యలపై చర్చించేందుకు చంద్రబాబు, అచ్చెన్నాయుడు సిద్ధమా? అని సవాల్ విసిరారు.కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. ఏపీలోని బెల్టు షాపుల్లో 90 శాతం నకిలీ మద్యమే. నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో బెల్టు షాపులను ఎత్తేశాం. ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదు. మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ ఎక్కడుంది?. ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. ప్రజల ఆరోగ్యంతో సంబంధం లేకుండా దోచుకుంటున్నారు' అని ఘాటు విమర్శలు చేశారు.

## ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా విజయోత్సవాలు

తెలంగాణ రైజింగ్‌తో పాటు తెలంగాణ ఆవిర్భావం, అభివృద్ధి అంశాలు కలగలిపి ఒక సమగ్ర ప్రణాళికతో ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణపై ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం ఎలా సాధించాం, కొత్త రాష్ట్రంలో ఎన్ని విజయాలు నమోదు చేశాం, భవిష్యత్తు లో తెలంగాణ రాష్ట్రం ఏం సాధించబోతుంది అనే విషయాలను ప్రపంచానికి వివరించే విధంగా కార్యక్రమాలు ఉండాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. పెట్టుబడిదారులను ఈ విజయోత్సవానికి ఆహ్వానిస్తున్నామని అన్నారు. పెద్ద ఎత్తున %మీఖ% లు జరిగేలా వాతావరణం ఉండాలని సూచించారు. దుబాయ్ ఫెస్టివల్ పూర్తిగా దుబాయ్ పట్టణానికి దూరంగా జరుగుతుంది, అదే పద్ధతిలో మన రాష్ట్రంలోనూ ఫ్యూచర్ సిటీలో కొన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు.సీనియర్, జూనియర్ అధికారులతో కలిపి కమిటీలు వేయాలని ప్రణాళిక ప్రకారం పనులు విభజించుకుని నాణ్యతతో సకాలంలో అనుకున్న ప్రణాళికను అమలు చేసేలా ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం, మూసీ పునర్జీవనం, ఫ్యూచర్ సిటీ, ఇప్పటికే అనేక పరిశ్రమలను తెలంగాణ ఆకర్షిస్తోంది, భవిష్యత్తు తెలంగాణ ఎలా ఉండబోతుందో ఈ వేడుకల్లో ప్రపంచానికి చూపించే విధంగా ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు, స్పెషల్ సి ఎస్ జయేశ్ రంజన్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ విభాగాల కార్యదర్శులు, సమాచార పౌర సంబంధాల కమిషనర్ ప్రియాంక, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబం నుంచి ఎన్ని కోట్లు కక్కించారు?

అయిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.ఎన్నికల సందర్భంగా అభయహస్తం పేరుతో మేనిఫెస్టోను ప్రకటించిందని అది అభయస్తం కాదు భస్మాసుర హస్తం అని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 23 నెలల పాలనపై 'బూటకపు హామీలు మోసపూరిత వాగ్ధానాలు' పేరుతో ఇవాళ బీజేపీ చార్జిషీట్ విడుదల చేసింది. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్ రావు ఈ చార్జిషీట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు.. కేసీఆర్ కుటుంబం దోచుకున్న డబ్బులను కక్కించి కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేస్తామని రాహుల్ గాంధీతో చెప్పించారని మరి కేసీఆర్ కుటుంబం వద్ద ఎన్ని కోట్లు కక్కించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మొదటి హామీగా ప్రతిరోజు ప్రజాదర్బార్?ను నిర్వహిస్తామని చెప్పిన హామీ ఇచ్చిందని ఫస్ట్ హామీనే అమలు చేయలేకపోయిందని ధ్వజమెత్తారు.111 జీవో రద్దు చేయడం వెనుక లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని గతంలో ఆరోపించిన కాంగ్రెస్ ఇప్పుడు తానే దోపిడికి పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇక్కడ దోచుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని 30 శాతం కమీషన్ సర్కార్ అని ఆరోపించిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కమిషన్లు తీసుకుంటోదని ఈ విషయాన్ని స్వయంగా సెక్రటేరియట్ వద్ద కాంట్రాక్టర్లే చెబుతున్నారన్నారు. రేవంత్ సర్కార్ లో మంత్రులు ఎంత పర్సంటేజ్ తీసుకుంటున్నారో కావాలంటే ఆడియో వినిపించాలంటే వినిపిస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు రూ. 12 ఇస్తామని హామీ ఇచ్చి ఎంత మంది డ్రైవర్లకు ఆ డబ్బులు ఇచ్చారో చెప్పమన్నారు.

## కంటితుడుపు చర్యలు కాదు..
## రైతులను కష్టకాలంలో ఆదుకోవాలి

పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మొంథా తుపాన్ కారణంగా పంట నష్టపోయి రోదిస్తున్న అన్నదాతలను ప్రభుత్వం తక్షణ సాయంతో ఆదుకోవాలని, కేవలం రూ.10 వేలతో కంటితుడుపు చర్యలు కాకుండా వరి పంటకు ఎకరాకు రూ.25 వేలు, పత్తి పంటకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో తిరగనివ్వమని ఎమ్మెల్యే హెచ్చరించారు.మొంథా తుపాన్ కారణంగా నియోజకవర్గంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన వర్షానికి పంట నష్టం జరిగిన హుజూరాబాద్ మండలంలోని జూపాక, రాంపూర్ గ్రామాల్లో పర్యటించి రైతులను పరామర్శించి ఓదార్చారు. అకాల వర్షం కారణంగా అన్నదాతల ఆరు నెలల కష్టం బూడిద పాలు కాగా కన్నీళ్లు తుడవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 10 వేలు ప్రకటించి చేతులు దులుపుకోవడం ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి రైతుల పై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని కౌశిక్ రెడ్డి అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 30 వేల ఎకరాలకు పైగా వరి, పత్తి పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనాలు చెబుతుంటే అధికారులు మాత్రం కేవలం 825 ఎకరాలు మాత్రమే పంట నష్టం జరిగిందని ప్రభుత్వానికి నివేదికలు అందించడం దారుణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో అన్నదాతలు రోదిస్తున్న తీరు చూసి కలత చెందానని, క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన రైతులందరికీ నష్టపరిహారం అందించే వరకు పోరాటం చేస్తానని తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రంగా కాకుండా పంట నష్టం జరిగిన ప్రతి గ్రామంలో క్షేత్ర పరిశీలన జరిపి వాస్తవ నివేదికలు ఉన్నతాధికారులకు అందించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే, స్వయంగాతానే పరిశీలిస్తానని హెచ్చరించారు. ?ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. రైతు భరోసా ,బోనస్, కౌలు రైతుకు భరోసా, రెండు లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్ వెంటనే చెల్లించాలన్నారు. రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు, నిరుద్యోగులకు 2 లక్షలు, విద్యార్థులకు విద్యా భరోసా కార్డు డబ్బులు, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేలు హామీలను అమలు చేయాలన్నారు. ?"మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి, లేనియెడల కాంగ్రెస్ నాయకులను, శ్రేణులను గ్రామాల్లో తిరగనివ్వమని ఖబర్దార్" అంటూ కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. "బాకీ కార్డులతో మీ బతుకులను బజారులో ఎండ కడతాం, తస్మాత్ జాగ్రత్త"

## అంతపెద్ద తుపానులో ఎక్కువ ప్రాణనష్టం లేకుండా చూశాం... కానీ ఇవాళ భారీ ప్రాణ నష్టం జరిగింది

శ్రీ సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లిలో 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ ఘటనను ప్రస్తావించారు. అంత పెద్ద తుపానులో ముందస్తు ప్రణాళిక ద్వారా ఎక్కువ ప్రాణ నష్టం లేకుండా చూడగలిగామని... తీరా చూస్తే ఈరోజు ప్రైవేటు వ్యక్తుల బాధ్యతా రాహిత్య చర్యలతో ఇంత పెద్ద ప్రాణనష్టం జరిగిందని... ఇది అత్యంత బాధాకరమని అన్నారు.కాగా, ప్రజావేదిక సభ వేదికగా కాశీబుగ్గ మృతులకు సంతాపంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఆలయ నిర్వాహకులు ముందుగానే పోలీసులకు చెప్పి ఉంటే భక్తులను క్యూలైన్లలో నియంత్రించేందుకు అవకాశం ఉండేదని చంద్రబాబు అన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.'పార్టీ సిద్ధాంతాలపై అవగాహన లేని వారికి టికెట్లు ఇస్తే ఎలా ఉంటుందో తిరువూరులో పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది. పార్టీ లేకపోతే వారి పరిస్థితేంటో తెలుసుకోకుండా.. పార్టీ లైన్ దాటి ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందే' అని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. చాలా మంది ఎమ్మెల్యేలు తమ వ్యక్తిగత ఇమేజ్‌తో గెలిచామని అనుకుంటున్నారని.. ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని ఆక్షేపించారు. అలాంటి వారు నిరభ్యంతరంగా బయటకు వెళ్లి వ్యక్తిగతంగా పోటీ చేసి గెలవొచ్చన్నారు. పార్టీ అండ లేకపోతే వారి పరిస్థితేంటో అప్పుడు అర్థమవుతుందని చెప్పారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు సుమారు 4 గంటలు అక్కడే గడిపారు. పార్టీ నేతలతో వివిధ అంశాలపై చర్చించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ వివాదంపై ఈ సందర్భంగా తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ కేశినేని శివనాథ్ (చిన్ని)ని పిలిపించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. క్రమశిక్షణ కమిటీ ముందుకు విడివిడిగా రప్పించి వివరణ తీసుకోవాలని.. దానిపై తనకు నివేదిక ఇవ్వాలన్నారు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చాక ఇద్దరితోనూ మాట్లాడతానని, విభేదాలు కొలిక్కిరాకుంటే కఠిన చర్యలకు వెనుకాడనని తేల్చిచెప్పారు. ఎవరైనా సరే పార్టీ టికెట్ ఇచ్చిన తర్వాత పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని, పార్టీ లైన్ దాటితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.. భగవద్గీతపై వ్యాఖ్యలు చేశారంటూ జరుగుతున్న ప్రచారంపైనా సీఎం స్పందించారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు ఆచితూచి మాట్లాడాలని.. వారు మాట్లాడే మాటలు రాష్ట్రం మొత్తం ప్రభావం చూపుతాయని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఇప్పటికే గాడిలో పెట్టామని.. ఆటోపైలట్ మోడ్‌లో పెట్టామన్నారు. గ్రామ సచివాలయాల పేరును స్వర్ణాంధ్ర సెంటర్లు లేదా స్వర్ణాంధ్ర కేంద్రాలుగా మార్పు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపైనా నాయకులతో సీఎం చర్చించారు. చంద్రబాబు ఇంకా ఏమన్నారంటే..

సుశిక్షిత శ్రేణులను తయారుచేయాలి..

పార్టీ శ్రేణులను సుశిక్షితులుగా తయారు చేయడంపై దృష్టి సారించాలి. రాజకీయాల్లోకి రావడం అంటే కేవలం డబ్బు సంపాదన కోసమేనన్న ఆలోచనను తుడిచివేయాలి. ఆర్థిక స్థిరత్వం కోసం వేరేమార్గం చూసుకోవాలి. ప్రజాసేవకే రాజకీయాల్లోకి రావాలి. ఈ దిశగా క్యాడర్‌కు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. మద్యం వ్యాపారంలో ఎక్కువ మంది రాజకీయ నాయకులు ఉంటున్నారు. దానిద్వారా సంపాదించిన డబ్బు ఉండదు. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం కేసు దానికి ఉదాహరణ. ఇక వారంలో ఒకరోజు పార్టీ కార్యాలయానికి కేటాయిస్తా. ప్రభుత్వపరంగా.. పార్టీ పరంగా రెండింటికీ సమయం కేటాయిస్తా. కార్యాలయానికి వస్తే సొంతింటికి వచ్చిన అనుభూతి కలుగుతుంది.

జగన్‌కు అది అలవాటే!

జగన్‌కు బురదజల్లడం అలవాటే. కోడికత్తి డ్రామా, వివేకా హత్య, గులకరాయి డ్రామా.. ఇవన్నీ తానేచేసి మనపై బురదజల్లాడు. తుఫాన్‌పై ఇప్పుడు విమర్శలు చేస్తున్నాడు. ప్రజలను మోసం చేసి మభ్యపెట్టి రాజకీయం చేద్దామన్న ఆలోచనే తప్పు.. వారికి మంచి చేసి రాజకీయం చేద్దామన్న ఆలోచన జగన్‌కు లేదు. సోషల్ మీడియాలో వైసీపీ ఫేక్ ప్రచారాలకు.. వాస్తవాలతో దీటుగా సమాధానమివ్వాల్సిందే. దీనికోసం సంబంధిత నిపుణులను నియమించుకోవాలి. సోషల్ మీడియాలో సమర్థంగా పనిచేయకపోతే వైసీపీ చేసే దుష్ప్రచారాలనే ప్రజలు వాస్తవాలని నమ్మే ప్రమాదముంది. తుఫాన్‌ను దీటుగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం చేసిన కృషిని మన పార్టీ నేతలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోయారు. లండన్ పర్యటన ముగించుకుని వచ్చాక జిల్లా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీని ప్రకటిస్తా. (పల్లాతో) జాబితాలు సిద్ధంగా ఉన్నాయి.. లండన్ నుంచి వచ్చిన తర్వాత నా వద్దకు వస్తే ఓ గంట కూర్చుని జాబితాలు ఖరారు చేద్దాం.

ప్రజలను కలిసే తీరిక కూడా లేదా?

కొంతమంది ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ మంజూరు లేఖలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలను కలిసే తీరిక కూడా వారికి లేదా? వారి జాబితా ఇవ్వండి. వారితో నేనే మాట్లాడతా. ఎమ్మెల్యేలందరూ ఆదివారం(2న) తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి. నష్టం అంచనాలను సరిగా వేస్తున్నారా.. పరిహారం సరిగా అందిందా లేదా వంటి విషయాలపై ప్రజలతో మాట్లాడి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి.

మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో జరిగిన ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే ప్రాథమిక నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలని, తుది నివేదిక అందేలోపు తక్షణ సాయం కోరాలని సూచించారు. ఈ విషయమై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతానని ఆయన తెలిపారు. తుఫాన్ అనంతర సహాయక చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాల నుంచి యుద్ధప్రాతిపదికన నీటిని మళ్లించి రైతులను ఆదుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, శనివారం నాటికల్లా ఆ నీటిని పూర్తిగా మళ్లించే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. పంట దిగుబడి తగ్గిపోకుండా ఉండేందుకు శాస్త్రవేత్తల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా బాపట్ల జిల్లాలోనే అత్యధికంగా 60 శాతం వ్యవసాయ క్షేత్రాలు నీట మునిగినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాపట్ల జిల్లాలో ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని అధికారులు సీఎంకు హామీ ఇచ్చారు. మరోవైపు, కృష్ణా నదిలో వరద ఉధృతి ప్రస్తుతం తగ్గిందని అధికారులు వెల్లడించారు.మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 100 మంది సిబ్బందిని గుర్తించి సన్మానించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారు

తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు.మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు.ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఫైర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

## తెలుగువారి ఆత్మగౌరవంకోసం అలుపెరగని పోరాటం చేశారాయన

అదే సమయంలో కూటమి ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు."పొట్టి శ్రీరాములుగారి అహింసా దీక్షతో, ప్రాణత్యాగంతో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. తెలుగువారి ఆత్మగౌరవంకోసం అలుపెరగని పోరాటం చేశారాయన. పొట్టి శ్రీరాములుగారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జరపకుండా చంద్రబాబుగారి ప్రభుత్వం చారిత్రక తప్పిదాలకు పాల్పడుతూనే ఉంది. పొట్టి శ్రీరాములుగారి త్యాగాన్ని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అవమానపరచడమే. రాష్ట్ర అవతరణ దినోత్సవం రాజకీయాలకు అతీతంగా జరగాలి" అని ఎక్స్ ఖాతాలో కోరారాయన. పొట్టి శ్రీరాములుగారి అహింసా దీక్షతో, ప్రాణత్యాగంతో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. తెలుగువారి ఆత్మగౌరవంకోసం అలుపెరగని పోరాటం చేశారాయన. పొట్టి శ్రీరాములుగారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ, ఇవాళ రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ భాషా ప్రతిపాదికన.. 1956లో నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అప్పటి నుంచి 58 ఏళ్లపాటు ఆ తేదీనే అవతరణ దినోత్సవంగా నిర్వహిస్తూ వచ్చాయి ప్రభుత్వాలు. 2014, జూన్ 2వ తేదీన తెలుగు రాష్ట్రాలు విడిపోయాయి. వైఎస్సార్‌సీపీ హయాంలోనూ ఆ వేడుకలు జరిగాయి. అయితే 2024లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా జరపడం లేదు. అందువల్ల కూటమి ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో.. శనివారం తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి పార్టీ నేతలు నివాళులర్పించారు. ప్రభుత్వం వేడుకలను నిర్వహించకపోవడాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా తప్పుబట్టారు. "పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అలాంటిది ఆయన త్యాగానికి చంద్రబాబు విలువ లేకుండా చేశారు. ప్రభుత్వం తరపున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులే చందాలు వసూలు చేసుకుని పొట్టి శ్రీరాములు విగ్రహం పెట్టుకోమని లోకేష్ సూచించారు. అందుకే మండలాలు, జిల్లాల వారీగా టార్గెట్ పెట్టి చందాలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం పొట్టి శ్రీరాములు విగ్రహం పెట్టలేని స్థితిలో ఉందా?. ఎన్టీఆర్ విగ్రహానికి వందల కోట్లు ఖర్చు పెడతారుగానీ.. పొట్టి శ్రీరాములుని మాత్రం విస్మరిస్తారా?. ఇది సరైన నిర్ణయం కాదు. ప్రభుత్వమే పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. వైశ్యుల దగ్గర చందాలు వసూలు చేస్తామంటే సహించం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు.

పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ శుక్రవారం నిర్వహించారు. నక్కపల్లిలోని హోం మంత్ర క్యాంపు కార్యాలయంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులు కార్యక్రమానికి హాజరయ్యారు. వారికి హోం మంత్రి అనిత వంగలపూడి 5లక్షల 33వేల రూపాయలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక అవసరాలకు సీఎం సహాయనిధి వరంలా మారిందన్నారు.చాలా మంది వైద్య ఖర్చులను భరించలేక అనారోగ్యంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారు సీఎంఆర్ఎఫ్ పథకం కింద దరఖాస్తు చేసుకుంటే వారికి ఆర్థిక సాయం మంజూరవుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఏ కష్టం రాకుండా సీఎం చంద్రబాబు నాయుడు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హోం మంత్రి కోరారు.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చోటు చేసుకున్న దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత విచారణకు ఆదేశించారు.ఈ విషయమై

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

శ్రీకాకుళం జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా సహాయక చర్యలను ముమ్మరం చేయాలని సూచించారు.కార్తీక మాసం, ఏకాదశి, శనివారం కావడంతో శ్రీకాకుళం కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఒక్కసారిగా రద్దీ పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు 9 మంది ప్రాణాలను కోల్పోయారు. గాయపడిన వారిన స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్థానిక శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు.ఈ ఘటనపై హోంమంత్రి అనిత స్పందిస్తూ, "కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మరణించారన్న వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రమాదం గురించి తెలియగానే అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించాం. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని సూచించాం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. కూటమి ప్రభుత్వం వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుంది" అని భరోసా ఇచ్చారు.ప్రమాదం జరిగిన తీరును హోంమంత్రి అనిత విలేకరులకు వివరించారు. ఈ ఆలయం మొదటి అంతస్తులో ఉందని, భక్తులు సుమారు 20 మెట్లు ఎక్కి పైకి వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు.

## కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసింది

ఈ ఘటన జరిగింది. భక్తుల రద్దీతో రెయిలింగ్ ఊడిపడింది. ఈ క్రమంలో భక్తులు ఒకరిపై ఒకరూ పడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పుకొచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్ తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యానని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్.క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులని ఆదేశించారు. వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి తమ ప్రభుత్వం దిశానిర్దేశం చేసిందని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుందని భరోసా కల్పించారు. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవదాయ శాఖ అధికారులని ఆదేశించారు. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు ప్రధాని. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా.. అలాగే, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు ప్రధాని మోదీ.అలాగే, కాశీబుగ్గ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అమిత్ షా పేర్కొన్నారు.శ్రీకాకుళం కాశీబుగ్గ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తుల మరణం అత్యంత విషాదకరమని చెప్పుకొచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# సీఎం చంద్రబాబు మంత్రి సుభాష్ కు ప్రశంసలు.

ప్రశంసాపత్రం షీల్డ్ సిఎం చేతులు మీదుగా ప్రదానం




**రామచంద్రపురం, నవంబర్ 1 (శ్రీచక్ర)** మొంథా తుఫాన్ ప్రభావంతో అతలాకుతమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం ఉండవిల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహం నందు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి సీఎం చంద్రబాబు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లా లోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా మంత్రి సుభాష్ ని అభినందించినట్లు ఒక శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తుఫాన్ కు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

నియోజకవర్గంలో పలుచోట్ల నేలనంటిన వరిచేలు పరిశీలన.

వైసీపీ కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్ .





**రామచంద్రపురం, నవంబర్ 1 (శ్రీచక్ర)** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టం వాటిల్లిన రైతాంగాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రామచంద్రపురం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ కోరారు. ఈ మేరకు శనివారం దెబ్బతిన్న వరి పంటలను రామచంద్రపురం నియోజకవర్గంలో పలుచోట్ల ఆయన వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి వెళ్ళి పరిశీలించారు.పరిశీలనలో బాగంగా వెల్ల, కందులపాలెం, తాటిపల్లి, నరసాపురపు పేట, ఓదూరు, చోడవరం గ్రామాల్లో పంటలను పరిశీలించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు . ఈసందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలనని వారి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం చెల్లించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, ఎంపీపీ అంబటి భవాని, వైసీపీ సర్పంచులు , ఎంపిటీసీలు, నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రచ్చబండ కార్యక్రమం - ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ





**అనకాపల్లి, నవంబర్ 01(శ్రీ చక్ర):** పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం గుర్రంపాలెం పంచాయతీ అక్కిరెడ్డిపాలెం గ్రామంలో సర్పంచ్ ఉగ్గిన గోవింద్ ఆద్వర్యంలో నక్క మహేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ పాల్గొన్నారు.అదీప్ రాజ్ మాట్లాడుతూ ఆంధ్రా రాష్ట్ర చరిత్ర లో ఎప్పుడు లేనివిధంగా జగన్ ప్రభుత్వం లో 17నూతన మెడికల్ కాలేజీ కు శ్రీకారం చుట్టారు.అలాంటి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తూ ప్రైవేటీకరణంకు సిద్ధం అయ్యారు.ప్రతి ఒక్కరు మీ సంతకం రూపంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మీ గళాన్ని వినిపించాలని అని అన్నారు.నూతనంగా నియమితులైన మండల పార్టీ కార్యదర్శి అక్కిరెడ్డి వెంకటరమణ ను శాలువ తో సత్కరించిన అదీప్ రాజ్ ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉప్పిలి కనకరాజు,మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కలిగి రాము, కార్యదర్శి అక్కిరెడ్డి వెంకటరమణ, నక్క బాలు, అక్కిరెడ్డి విజయ్, కోసెట్టి ప్రసాద్, అక్కిరెడ్డి ఎర్రి నాయుడు, ఉగ్గిన దిలీప్, అక్కిరెడ్డి కోటేశ్వరరావు కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గున్న ఎమ్మెల్యే సుందరపు





**యలమంచిలి, నవంబర్ 01(శ్రీ చక్ర):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండలం శెట్టిబలిజి గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షన్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజామునే పింఛన్లు అందిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదే విధంగా నియోజకవర్గంలో మొంథా తుఫాన్ లో నష్టపోయిన ప్రతి ఒక్క బాధితుల్ని ఆదుకుంటామని, ఎవరు నిరాశ చెందకుండా ఉండాలని తెలిపారు.అనంతరం ఎస్సి కాలనీలో శారదానదికి గండి పడి నీట మునగడంతో ఎమ్మెల్యే చొరవ తీసుకుని తక్షణమే పారిశుధ్య పనులు మెరుగుకు ఆదేశించారు. దగ్గరుండి పనులను పర్యవేక్షించి,నీట మునిగిపోయే సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించాలని అధికారులతో అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు మార్కెట్ కమిటీ ద్వారా ఉల్లి, బంగాళదుంపలు పంపిణీ.

ద్రాక్షారామం మార్కెట్ కమిటీ చైర్మన్ రిషి



**రామచంద్రపురం, నవంబర్ 1 (శ్రీచక్ర)** గత నాలుగు రోజులక క్రితం మొంథా తుఫాన్ ప్రభావంతో పునరావస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ద్రాక్షారామ వ్యవసాయ మార్కెట్ తరపున మార్కెట్ తరపునఉల్లిపాయలు బంగాళాదుంపలు అందజేసినట్లు ద్రాక్షారామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తెలియజేశారు. ఇప్పటికే కే. గంగవరం మండలం ,రామచంద్రపురం రూరల్ మండలాలకు అందజేయడం జరిగిందని మిగతా కాజులూరు మండలానికి అందజేయవలసి ఉందని చైర్మన్ రిశ్వంత్ రాయ్(రిషి) తెలియజేశారుఈ మేరకు శనివారం మొంత్ తుఫాన్ ప్రభావంతో పునరావాసంలో ఉన్న బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ద్రాక్షారామం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా 2,712 కేజీలు ఉల్లిపాయలు,2,712 బంగాళదుంపలు తుఫాన్ బాధితులకు సహాయార్థం పునరావస కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రజలకు అందించాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ నుంచి వచ్చిన బంగాళదుంపలు, ఉల్లిపాయలను శనివారం ద్రాక్షారామం మార్కెట్ యాడ్ నుంచి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ ఆధ్వర్యంలో కే గంగవరం, రామచంద్రపురం రూరల్ మండలాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో వైస్-చైర్మన్ నాగేశ్వరి నాగార్జున సభ్యులు నారపరెడ్డి బలరాం, జక్కంపూడి బాబులు, సలాది పుష్పవతి, విజయ భాస్కర్, చిన్ని కృష్ణ, రాఘవేంద్ర,వళ్ళు అర్జున్ రావు, రెడ్డి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టాన్ని రైతులకు ప్రభుత్వం భర్తీచేయాలి.

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్.

నష్ట పరిహారం కౌలు రైతులకే దక్కాలి.

రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

సాగు ఎవరు చేస్తే వారి పేర్లు రైతు సేవా కేంద్రంలో నమోదు చేయాలి.





**కాజులూరు, నవంబర్ 1 (శ్రీచక్ర)** కాకినాడ జిల్లా కాజులూరు మండలపరిదిలో మొంథా తుఫాన్ రైతాంగానికి చాలా నష్టం కలిగించిందని ఈ నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది .ఈ మేరకు శనివారం మండలానికి చెందిన చేదువాడ గ్రామంలో జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ రైతాంగం పట్ల ప్రకృతి పగ పట్టిందని దీనికి తగ్గట్టుగా ప్రభుత్వం స్పందించి రైతన్న ఆదుకునే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .పంట నష్టం 33శాతం దాటి ఉంటే రాస్తామని ఎకరానికి 6000 వస్తుందని ఆ ఎకరంలో మిగిలిన పంట కొనుగోలు చేయబోమని ప్రభుత్వం అనడం అన్యాయం అన్నారు .మిగతా పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు . ప్రస్తుతం పంట నష్టం అంచనా వేసే గడువు వారం రోజులు పెంచాలని అప్పుడే సరియైన పంట నష్టం అంచనా వస్తుందని అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సాగులో ఎవరుంటే వారి పేరు నమోదు చేయాలని గత ప్రభుత్వం కౌలు కార్డులు రాకుండా అన్యాయం చేసిందనో ఆవేదన వ్యక్తం చేశారు రు .అదే విధానం ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఈ క్రాపు భూ యజమాని పేరా రాయించుకున్నప్పటికీ సాగులో ఉన్న రైతు పేరు నమోదు చేయాలన్నారు ప్రతి మండలంలో కౌలు కార్డులు లేనివారు ఎక్కువమంది కౌలు రైతులు ఉన్నారని అలాగని చెప్పి సాగు చేయని భూ యజమానుల పేరు రాయడం సరైంది కాదన్నారు భూ యజమానులు కూడా మానవత్వంతో ఆలోచించి కౌలు రైతులకు మేలు చేయాలన్నారు ప్రభుత్వం అలాగే రైతు సేవ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది కూడా కౌలు రైతుల పట్ల చిత్తశుద్ధితో ఆలోచించాలని కోరారు. కౌలు రైతుల సమస్యలపై శుక్రవారం కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి కలెక్టర్ సన్మోహన్,అగ్రికల్చర్ జెడి విజయకుమార్ లను కలిసి ఈ విషయంపై చర్చించామన్నారు ఈ కార్యక్రమంలో చేదువాడ సర్పంచ్ గంజా దేవి సూరిబాబు, కుడిపూడి భూచక్రం ,పెంకే సూర్యనారాయణ ,రెడ్డి నరసింహామూర్తి ,గంజా కొండా ,కురుపుడి కోటేశ్వరరావు కాదా కొండ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా ఆసరా.



పింఛన్లు పంపిణీలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం



**కాజులూరు, నవంబర్ 1(శ్రీచక్ర)** నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ నాయకులు మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేర్కొన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈమేరకు శనివారం కాజులూరు మండలం కోలంక, కుయ్యేరు గ్రామాల్లో, జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు,కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ది కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. ఈ కాజులూరు ఎంపీడీవో జె రాంబాబు, కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కోలంక పిఏసిఎస్ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు,మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణ మూర్తి,అన్యం శ్రీరామచంద్రమూర్తి, డీసీ విజయగోపాలబాబు, కృష్ణ చైతన్య, బొండడా పణి, వినకోటి కిరణ్ , జనా వరప్రసాద్, పోరాట లావరాజు, గణపరెడ్డి శ్రీను,కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్ లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల పోరాటానికి కమ్యూనిస్టు పార్టీలు అండగా ఉంటాయి





**నక్కపల్లి, నవంబర్ 01(శ్రీ చక్ర ):** నక్కపల్లి మండలం రాజయ్య పేట లో బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా గత నలభై ఎనిమిది రోజులు గా మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి రాష్ట్రంలో గల కమ్యూనిస్టు పార్టీల అగ్రనేతలు శనివారం రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న ధర్నా శిబిరం లో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నలభై ఎనిమిది రోజులు గా మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు, అభివృద్ధి పేరుతో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేసి ప్రజలు ప్రాణాలు తో చెలగాటం ఆడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు, ఇప్పటికే హెటిరో డ్రగ్స్ మందులు కంపెనీ వ్యర్థ రసాయన జలాలు పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా శుద్ధి చేయకుండా సముద్రంలోకి వదలడం వలనే చేపలు చనిపోయి వేట లేక ఉపాధి కోల్పోతున్నారు,మరో పక్క తీవ్ర మైన వ్యాధుల బారినపడి అనేక మంది మరణించారు, ఇప్పుడు మరలా బల్క్ డ్రగ్స్ కుంపటి మత్స్యకారుల గుండెల మీద పెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడటం ఏవిధమైన అభివృద్ధి అని ప్రశ్నించారు, ప్రజలు కోరుకునే అభివృద్ధి చేయాలి తప్ప ప్రజలు వద్దనే బల్క్ డ్రగ్స్ పార్క్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఇక్కడ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కు ఏవిధమైన అనుమతులు లేవని తెలిపారు, ప్రజాభిప్రాయ సేకరణ కూడా పోలీసుల నిర్బంధం లో ప్రజలు గొంతు నొక్కి నిర్వహించారు. అయినా ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకించారని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం ప్రజలు వ్యతిరేకతను పరిగణనలోకి తీసుకుని బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అత్యంత ప్రమాదకరమైన రసాయన కంపెనీ లు సముద్ర తీరంలో ఏర్పాటు చేసి సముద్ర తీరాన్ని డంపింగ్ యార్డ్ గా మార్చుతున్నారని, ప్రభుత్వాలు మత్స్యకారులు పై యుద్ధం ప్రకటించాయని దీనిని మత్స్యకారులు అందరూ రాజకీయాలకు అతీతంగా పోరాడి సముద్ర తీరాన్ని, మత్యసంపద ను కాపాడుకోవాలని కోరారు.రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మేమంతా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలు గా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి బి.ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గం మత్స్యకారులు నలభై ఎనిమిది రోజులు గా పోరాడుతున్న హెూం మంత్రి స్పందించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు,పేదల దగ్గర కారు చౌకగా భూములు కొల్లగొట్టి కార్పోరేట్ కంపెనీలకు కారుచౌకగా భూముల అప్పగించడమే కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అని తెలిపారు, మీరు చేస్తున పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. పోలీసులను ఇంత పెద్ద ఎత్తున మోహరించడం ఏ విధమైన ప్రజాస్వామ్యం అని అన్నారు, కార్పోరేట్ లకు కొమ్ము కాస్తున్న అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ దీనిపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.ఎన్నికల ముందు అనకాపల్లి జిల్లా ను అభివృద్ధి చేస్తామని చెప్పిన ఎంపీ బల్క్ డ్రగ్స్ కంపెనీలు పెట్టడమా అభివృద్ధి అని ప్రశ్నించారు, వెంటనే ప్రభుత్వం బాల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పోలా ఈశ్వరరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎమ్మెస్ నాగరాజు, ఎస్వీయూ సిఐ నాయకులు గోవిందరాజులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,మహిళా సమాఖ్య నాయకులు విమల మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు ఎం.మహేష్ బాబు,సిపిఐ నాయకులు బి.బాబ్జీ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి

రామునాయుడు,డి.వెంకన్న,బి.వెంకటరమణ,ఆర్.శంకరరావు, ఆర్.దొరబాబు,జి.శ్రీరామ్,ఆర్.జగ్గారావు,జీ.సత్యనారాయణ, ఎం.రాజేష్,వి.అర్జునరావు,సి.హెచ్.ప్రమీల, ఎం.సత్యనారాయణ, గురు బాబు ఆర్.రాము,జీ.దేముడునాయుడు,జీ.సోమేశ్వరరావు,పి.తాతీలు, నానాజీ, సోమేష్, కాశీ రావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

బిజెపి మార్కాపురం పట్టణ అధ్యక్షుడు.పాదర్తి.ఆంజనేయులు.



**మార్కాపురం నవంబర్ 1 శ్రీ చక్ర:** మార్కాపురం..రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అని బిజెపి మార్కాపురం పట్టణ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు తెలిపారు..బిజెపి పట్టణ కార్యాలయంలో శనివారం న ఆయన మాట్లాడారు..ఈ సందర్భంగా బిజెపి నేత పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మనకు సాధించి పెట్టారని గుర్తు చేశారు..ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు..విభజిత ఆంధ్రప్రదేశ్ ను ప్రధాని నరేంద్ర మోడీ విశాల హృదయం తో ప్రత్యేక నిధులు కేటాయించి స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారని పేర్కొన్నారు.. కేంద్రం,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రత్యేక విజన్ తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని తెలిపారు..పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సతీష్,చక్రి తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ డబ్బును అందజేస్తున్న కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్

అవ్వ తాతలకు అండగా ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం




**మార్కాపురం నవంబర్ 1 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలోని 33 వ వార్డులో సోమవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ తాతలు దివ్యాంగులు ఇబ్బందులను గుర్తించి మాట తప్పని మడమతిప్పని నాయకుడు... నారా చంద్రబాబునాయుడు అని మేనిఫెస్టో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ పెంపు అవ్వతాతలకు ఆసరాగా ఉందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తారీకు ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతల యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చలవాది వెంకటేశ్వర్లు, చౌదరి వెంకటేశ్వర్లు, కందుల రాజశేఖర్ రెడ్డి, ఏరువా శివారెడ్డి, ఎస్.కె మౌలాలి, వెంకటయ్య, చిట్యాల వెంకటరెడ్డి, అల్లూరయ్య ఎస్కే భాష లు పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగేయాలి మాజీ ఎమ్మెల్యే .జంకె వెంకట్ రెడ్డి,



**మార్కాపురం నవంబర్ 1 శ్రీ చక్ర:** మార్కాపురం రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులేయాలని రాష్ట్ర అవతరణయ దినోత్సవం సందర్భంగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే %ూ% నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర విభజన అనంతరం విభజిత ఆంధ్రప్రదేశ్ ఆదాయ వనరు లాంటి హైదరాబాద్ ను కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. అయినా రాష్ట్ర ప్రజలు విభజిత ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వేగంగా సాగేలా తమ వంతు పాత్ర పోషిస్తూ వస్తున్నారని ఆయన కొనియాడారు. వైసీపీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏపీని మరింత అభివృద్ధి పరిచే దిశగా చర్యలు తీసుకొన్నారని ఆయన గుర్తుచేశారు.ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి గారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు నాయకులకుఅవ్వ తాతలకు అండగా ఉండడమే కూటమి పెరుగుత అండగా ఉండడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం... కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్.... మార్కాపురం పట్టణంలోని 33 వ వార్డులో సోమవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలకు రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

# దరిమడుగు హై స్కూల్ విద్యార్థుల విజయభేరి.



**మార్కాపురం నవంబర్ 1 శ్రీ చక్ర:** మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మార్కాపురం బాలురు) నందు నిర్వహించిన డివిజన్ స్థాయి యోగ చదరంగం విభాగములందు మార్కాపురం మండలం దరిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించి జిల్లాకు ఎంపిక కాబడినారు యోగా అండర్ 17 బాయ్స్ జై నిఖిల్ పదవ తరగతి అండర్ 14 బాయ్స్ డి. అన్వర్ సిక్స్త్ క్లాస్ బి. గౌతమ్ సిక్స్త్ క్లాస్ చదరంగం అండర్ 14 బాయ్స్ వి. సిద్ధార్థ సెవెంత్ క్లాస్ పై విభాగములలో ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు పి.బాబురావు ను ప్రధానోపాధ్యాయుడు ఎం. తిరుపతిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

ఈనెల 3 వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి,నవంబర్ 01(శ్రీచక్ర)** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయి.ఖజూ.స్త్రశీజ.అఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 3 వ తేదీన సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు.నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కర్నూలు చరిత్ర ప్రపంచానికి తెలిసేలా సంస్కృతి కార్యక్రమాలు







మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



**కర్నూలు, నవంబర్ 1 (శ్రీచక్ర):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీజీవీ కళాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక తెలుగు నాటక రంగ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కర్నూలు ఉత్సవ్ 2025 ర్యాలీని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి సి క్యాంపు సెంటర్లో ఉన్న టీజీవి కళాక్షేత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక నాటక రంగా అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త బివి రెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య ,తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూల్ నగరంలో కర్నూల్ ఉత్సవ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు . వారం రోజులపాటు కర్నూలు చరిత్రను ప్రపంచానికి తెలిసేలా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించడం అభినందనీయమని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాత్రికి రాత్రి రాలేదని, అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో వచ్చిందని వివరించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి మాత్రమే చేయలేదని, రాష్ట్రం కోసం, అన్ని సామాజిక వర్గాల కోసం, తెలుగువారి కోసం కృషి చేశారని వెల్లడించారు. అలాంటి గొప్ప వారిని ప్రతి సామాజిక వర్గం వారు గౌరవించాల్సిన అవసరం ఉందని వివరించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కర్మయోగి అని ఆయన అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ రెండు రాష్ట్రాలు ప్రస్తుతం సోదర భావంతో ముందుకు వెళుతున్నాయని, ఇది సంతోషదాయకమని వెల్లడించారు. అమర జీవి పొట్టి శ్రీరాములు స్మారకార్థం అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం 50 అడుగుల విగ్రహంతో పాటు మ్యూజియం ఏర్పాటు చేస్తుందని వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర మంత్రి , తన తనయుడు టీజీ భరత్ కోటి రూపాయలు ఏర్పాటు చేస్తానని ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రజలు గుర్తుంచుకునేలా ఈ కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు . కర్నూలు నగరంలో టీజీవి కళాక్షేత్రంలో వారం రోజులు పాటు జరిగే కర్నూలు ఉత్సవ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలో వారం రోజులపాటు టిజీవి కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. కర్నూల్ నగరంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ టీజీవి కళాక్షేత్రాన్ని అభివృద్ధి చేసి కళాకారులను ప్రోత్సహిస్తున్నారని వెల్లడించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలి

ప్రజల సమస్యల పరిష్కారంలో జిల్లాను

మొదటి స్థానంలో నిలపాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు, నవంబర్ 01 (శ్రీచక్ర):** ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా శని వారం మూడవ రోజు రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం, కమర్షియల్ ట్యాక్స్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు..వివిధ శాఖల జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తమ శాఖ కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించాల్సిన సేవలన్నీ సక్రమంగా అందించాలన్నారు.. అలాగే ప్రజల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు..ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలన్నారు..ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను ఓపిగ్గా వినాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, అలాగే ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రజాభిప్రాయ సేకరణ కూడా సానుకూలంగా ఉండేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, డిఎంహెచ్వో డా. భాస్కర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ,డిఇఓ శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# పత్తి రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పించండి



జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నవంబర్ 01 (శ్రీచక్ర):** పత్తి రైతులు నష్టపోకుండా మద్దతు ధర కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిన్నింగ్ మిల్లు ప్రతినిధులు, సీసీఐ అధికారులను కోరారు. పత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తిని బాగా ఆరబెట్టి తీసుకొని వెళ్తే మంచి ధర వస్తుందని రైతులలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. పత్తిని కొనుగోలు చేసిన తర్వాత వారం రోజులు పడుతోందని, అలా కాకుండా రైతుల ఖాతాలో అమౌంట్ ను వెంటనే జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులను ఆదేశించారు.. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా తమ వివరాలను సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలని, ఆ తర్వాత "కపాస్ కిసాన్" యాప్లో వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ పత్తిని కొనుగోలు చేసిన తర్వాత రైతుల ఖాతాలో అమౌంట్ ను జమ చేయడంలో అలసత్వం చేయకుండా వెంటనే చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ మొన్నటి నుండి 188 గ్రామాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియ మొదలైందన్నారు.. ప్రస్తుతం 139 రైతుల నుండి 3 వేల 12 క్వింటాల్ పత్తిని ప్రొక్యూర్ చేశారన్నారు. సమావేశంలో మార్కెటింగ్ శాఖ ఏడీఎం నారాయణమూర్తి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల ప్రతినిధులు, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు ..

# దేవుడిచ్చిన మంచి అవకాశం.. సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలి

పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలి

అఖిల భారత సర్వీసుల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి






**కర్నూలు, నవంబర్ 01: (శ్రీచక్ర):** అఖిల భారత సర్వీసుల అధికారులుగా దేవుడిచ్చిన మంచి అవకాశం.. సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతున్న 15 మంది (అఖిల భారత సర్వీసుల అధికారులు) జిల్లాలో కల్లూరు మండలం పెద్దటేకూరు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం, కర్నూలు రూరల్ మండలం గార్గేయ పురం, కర్నూల్ మున్సిపాలిటీ లలో కార్యకలాపాలను పరిశీలించేందుకు జిల్లాకు వచ్చారు. ఈ నెల 01 వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శనివారం వీరు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రాముఖ్యత, పర్యాటక ప్రాంతాలు, ఇతర వివరాల ను గురించి అఖిల భారత సర్వీసుల అధికారులకు వివరించారు.. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. సానుకూల దృక్పథంతో పని చేస్తూ, మనం పని చేస్తున్న ప్రాంతాల అభివృద్ధికి, ఆ ప్రాంత ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, 15 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**విశాఖపట్నం, నవంబర్ 1 (శ్రీచక్ర):** ఆధునిక సాంకేతిక, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ప్రముఖ రేడియాలజిస్ట్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రేడియాలాజిస్ట్, ఇమేజింగ్ అసోసియేషన్ 11వ రాష్ట్ర కాన్ఫరెన్స్- 2025 లో ముఖ్య అతిథిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న రేడియాలజీ నిపుణులు ఒకే వేదికపై కలిసి ఆరోగ్యరంగ అభివృద్ధి కోసం చర్చించడం నిజంగా ప్రేరణనిచ్చే విషయం అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు ఆరోగ్య సేవలలో కొత్త సాంకేతికతలు, నూతన ఆలోచనలతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యరంగంలో అనేక సంస్కరణలు తెచ్చారని, ఐ ఆర్ ఐ ఏ లక్ష్యం కూడా అదేనని ఆమె అభినందించారు.

# క్యాట్ కు ఎంపికైన శ్రీ చైతన్య విద్యార్థులు..

శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ గోను.చిరంజీవి,ఇంగిలాల.శివయ్య వెల్లడి..,




**కోట నవంబర్ 1(శ్రీ చక్ర) :-** జాతీయ స్థాయి పోటీ తత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించే%శీ%దుకు నిర్వహించే ఒలంపియాడ్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్ ) ను కోట శ్రీ చైతన్య స్కూల్ నందు క్యాట్ లెవెల్ .. 1 పరీక్ష నిర్వహించారు.ఈ పోటీ పరీక్షలో కోట శ్రీ చైతన్య స్కూల్ సి..బ్యాచ్ విద్యార్థులు 68 మంది విద్యార్థులు క్యాట్ ఎగ్జామ్ లో అర్హత సాధించి క్యాట్ లెవెల్ 2కి ఎంపికయ్యారు.క్యాట్ లెవెల్ 2 కి ఎంపికైన విద్యార్థుల అభినందన సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు ఏ.జీ.ఎం. నర్రా శ్రీకాంత్ ఆ,ర్.ఐ కోట శ్రీనివాసులు పాల్గొని నేటి పోటీ ప్రపంచంలో జ్ఞానాన్ని పెంపొందించే విధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా విధానం చక్కగా తోడ్పడుతుందని విద్యార్థులకు సూచించారు.క్యాట్ లెవెల్ 2కి ఎంపికైన విద్యార్థులకు నవంబర్ 9 వ తారీఖున నెల్లూరులో నిర్వహించు ఎగ్జామ్ కి హాజరు కావాల్సి ఉంటుందని, అదేవిధంగా లెవెల్ 2లో ఎంపికైన విద్యార్థులకు నగదు బహుమతి ,మెడల్స్, ప్రశంసా పత్రాలు అందిస్తారని పాఠశాల ప్రిన్సిపాల్ చిరంజీవి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ డిన్ శివయ్య,జోనల్ పిజికల్ డైరెక్టర్ ఠాగూర్, సి.బ్యాచ్ ఇంచార్జ్ వేణుగోపాల్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

# సీఎం చేతులు మీదుగా ప్రశంసా పత్రంను అందుకున్న కోట తాహాసిల్దార్ కె.జయ జయ రావు..,

మొంతా తుఫాన్ విధుల పట్ల అంకితభావంతో కృషి చేసినందుకే అవార్డు కు ఎంపిక...,

కోట తహసీల్దార్ ను గజ పూలమాల,శాలువా లుతో అభినందించిన రెవిన్యూ, జర్నలిస్టులు,తదితరులు.





**కోట నవంబర్ 1 (శ్రీచక్ర):** మొంతా తుఫాను సమయంలో సంసిద్ధత,సహాయక చర్యలలో అంకితభావం, నాయకత్వం,అవిశ్రాంతి కృషికి, ఇలాంటి సవాలు సమయాలలో పౌరుల భద్రత,శ్రేయస్సును నిర్ధారించడంలో తాహాసిల్దార్ నిబద్ధత,సామర్థ్యం,కరుణకు గుర్తింపుగా ప్రజాసేవ యొక్క అత్యున్నత ప్రమాణాలకు ఉదాహరణగా ఈ ప్రశంసా పత్రం నిలుస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోట తాహాసిల్దార్ కే.జయ జయ రావు యొక్క ఆదర్శప్రాయమైన సహకారానికి హృదయపూర్వక ప్రశంసలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. మొంతా తుఫాన్ లో విధులు పట్ల నిర్లక్ష్యం చేయకుండా కోట మండలంలో దైవాలదిబ్బ,దొరువు కట్ట,కొత్తపట్నం,గూడలి,వాకాడు బ్యారేజీ,సమస్యాత్మకమైన పలు గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయడంలో అలుపెరగని పోరాటం చేయడంతో ప్రభుత్వం గుర్తించి గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు చేతుల మీదగా శనివారం విజయవాడ లో కోట తహసీల్దార్ కటారి.జయ జయ రావు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది.ఈ మేరకు కోట తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు, జర్నలిస్టులు,పలువురు కలిసి భారీ గజ పూలమాల, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# ప్రజారోగ్య అధికారి బాధ్యతల స్వీకరణ



**కర్నూలు, నవంబర్ 1 (శ్రీచక్ర):** కర్నూలు నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారిగా డా.వై.నాగప్రసాద్ బాబు బాధ్యతలు స్వీకరించారు. శనివారం నగరపాలక కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు, ప్రజారోగ్య విభాగ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# చిలకల వారివివహామహెూత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం నంబర్ 1 శ్రీ చక్ర:** మార్కాపురం లిగిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేట పట్టణంలోని దర్గా కొండ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు చిలకల రమణారెడ్డి,లక్ష్మి గార్ల కుమారుడు వివాహ మహెూత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన హరీష్ కుమార్ రెడ్డి,జాహ్నవి రెడ్డి గార్లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు మరియు తదితరులు పాల్గొన్నారు..

# తర్లుపాడు మండలంలో కోటి సంతకాల సేకరణ



**మార్కాపురం నవంబర్ 1 శ్రీ చక్రం:** మార్కాపురం మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి, జగన్నాధపురం, తుమ్మల చెరువు గ్రామాలలో శనివారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్,పి.టి.సి వెన్నా ఇందిరా, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పాలుగున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేట్ పరం చేయడం వల్ల ప్రజలకు జరిగే నష్టాలను వివరించి కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్య కల సాకారం దిశగా కృషి చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటికరణ చేయడం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికి వెళ్లినా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లుపడు వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుబ్బులు, ఎంపీటీసీ వెంకటయ్య, వెంకంటి రామిరెడ్డి, మండలంలోని పలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాలుగున్నారు

# సంక్షేమం,అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

పింఛన్ల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న కమిషనర్ నారాయణరావు,ధనంకుల.



**మార్కాపురం,నవంబర్ 1: శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలోని 16 వ వార్డులో సోమవారం న సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ కమిషనర్ నారాయణరావు,16 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధనంకుల హరిబాబు యాదవ్ ఇంటింటికి వెళ్లి అవ్వా, తాతలకు,దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ, తాతలు,దివ్యాంగులు, వితంతుల ఇబ్బందులను గుర్తించి పెన్షన్లను పెంచి వారి ముఖాలలో సంతోషాన్నికలగజేస్తున్నారన్నారు.. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తారీకు ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతల యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ధనంకుల హరిబాబు యాదవ్,కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముద్దాయికి 10 ఏళ్ల కారాగార శిక్ష, లక్ష జరీమాన

### తీర్పు వెలువరించిన చోడవరం కోర్టు



**అనకాపల్లి నవంబర్ 01(శ్రీ చక్ర):** గంజాయి విక్రయం కేసులో ఒక ముద్దాయికి పదేళ్లు కారగార శిక్ష, లక్ష రూపాయలు జరిమాను విధిస్తూ చోడవరం కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఒకవేళ జరిమన చెల్లించని ఎడల మరో ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాలనీ తీర్పులో పేర్కొన్నారు. అల్లూరు జిల్లా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల కొనుగోలు, విక్రయం పై సెప్టెంబర్ 21 2021లో కేసు నమోదయింది. ఇందుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులపై ఎన్డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ముద్దాయి రాజు, (37) పంజాబీ హిందూ, అటూటా గ్రామం, బాబుగఢ్ పోలీస్ స్టేషను, గాజియాబాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడు. సెప్టెంబర్ 21, 2021న, అనంతగిరి పోలీస్ స్టేషను పరిధిలో, మత్తుపదార్థాలైన 620 కిలోగ్రాముల గంజాయితో పట్టుబడిన సంఘటనకు సంబంధించి ఈ కేసు నమోదు చేశారు. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయగా ఏ 2 రాజు ఆ రోజునే అరెస్టు చేయబడ్డాడు. తదనంతరం విశాఖపట్నం సెంట్రల్ జైల్లో రిమాండ్లో ఉన్నాడు. మరొక ముద్దాయి ఏ 1, ఈ తీర్పు సమయానికి కూడా పోలీసులకు దొరకని స్థితిలో ఉన్నాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 9వ అదనపు సెషన్స్ జిడ్జి కోర్ట్ శుక్రవారం ఏ 2 ముద్దాయి రాజుపై తీర్పు విలువరించినట్టు చోడవరం సీఐ అప్పలరాజు తెలిపారు.

## మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హెూం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు







**అనకాపల్లి, నవంబర్ 01(శ్రీ చక్ర):** మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హెూం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని శనివారం అమరావతిలోని ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనితకు ప్రశంసా పత్రం మరియు ఉత్తమ సేవా అవార్డు ను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. తుఫాను సమయంలో ప్రజల రక్షణ, సహాయక చర్యల సమన్వయంలో కీలక పాత్ర పోషించినందుకు హెూం మంత్రిని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రజాసేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన మార్గం మాకు దిశానిర్దేశమన్నారు. మీ శిష్యరికంలో ప్రజలకు సేవ చేయడం నేర్చుకున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. మీ చేతుల మీదుగా 'సైక్లోన్ మొంథా ఫైటర్' సర్టిఫికెట్ స్వీకరించడం, మీ నుంచి ప్రశంసలు అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభవమన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలోనే మొంథా తుఫాను సమయంలో ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా కాపాడగలిగాం అని అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు. మొంథా తుపానులో ప్రజలకు అండగా నిలిచిన హెూం మంత్రి వంగలపూడి అనిత పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. మొంథా తుఫాను సమయంలో అత్యుత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని శనివారం అమరావతిలోని ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనితకు ప్రశంసా పత్రం మరియు ఉత్తమ సేవా అవార్డు ను ముఖ్యమంత్రి స్వయంగా అందజేశారు. తుఫాను సమయంలో ప్రజల రక్షణ, సహాయక చర్యల సమన్వయంలో కీలక పాత్ర పోషించినందుకు హెూం మంత్రిని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ప్రజాసేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిన మార్గం మాకు దిశానిర్దేశమన్నారు. మీ శిష్యరికంలో ప్రజలకు సేవ చేయడం నేర్చుకున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. మీ చేతుల మీదుగా 'సైక్లోన్ మొంథా ఫైటర్' సర్టిఫికెట్ స్వీకరించడం, మీ నుంచి ప్రశంసలు అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేని అనుభవమన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలోనే మొంథా తుఫాను సమయంలో ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా కాపాడగలిగాం అని అన్నారు. తుఫాను సమయంలో ప్రజలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో పింఛను పంపిణి





**పాయుకురావుపేట, నవంబరు 01(శ్రీ చక్ర):** పాయకరావుపేట పి ఏ సీ ఎస్ చైర్మన్ దేవవరపు రాజబాబు ఆదేశాల మేరకు శనివారం ఎన్టీఆర్ పెన్షన్ పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న తెలుగుదేశం గ్రామ శాఖ అధ్యక్షుడు, కొంకిపూడి రమేష్, జనసేన నాయకులు అక్కిరెడ్డి వరహాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొంకిపూడి రామకృష్ణ, ఇసరపు అప్పలరాజు,బుద్దాల శ్రీను,సిద్దా సుబ్రమణ్యం,ఇసరపు తాతారావు,అనిశెట్టి వెంకట సూరి, జడ్పీ హైస్కూల్ చైర్మన్ ప్రగడ వీరబాబు, పెదకాపు గోపి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో నియామకాలను ప్రారంభించిన స్టార్‌లింక్.. త్వరలోనే శాటిలైట్ సేవలు అందుబాటులోకి తేనున్న మస్క్ కంపెనీ..!




ప్రపంక కుబేరుడు ఎలాన్ మస్క్ స్పేస్ఎక్స్ కంపెనీ యాజమాన్యంలోని స్టార్‌లింక్ భారత్‌లో నియామకాలను ప్రారంభించింది. భారత్‌లో ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభానికి సంకేతంగా పేర్కొంటున్నారు. కంపెనీ స్పేస్ఎక్స్ కెరీర్స్ పోర్టల్ ప్రకారం.. స్టార్‌లింక్ ఫైనాన్స్, అకౌంటింగ్ విభాగాల్లోని అనేక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్స్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అనలిస్ట్, టాక్స్ మేనేజర్ వంటి పోస్టులు భర్తీ చేయనున్నది. బెంగళూరు కేంద్రంగా స్టార్‌లింక్ సేవలు అందించనున్నది. భారత్‌లోని స్థానిక నివాసితులు, చెల్లుబాటు అయ్యే వర్క్ పర్మిట్‌లను కలిగి ఉన్న అభ్యర్థుల కోసం వెతుకుతున్నట్లు కంపెనీ పేర్కొంది.

# సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి విరాళాలు అంద చేయండి

### రూ.3 లక్షల విరాళాన్ని అందచేసిన మహిళా సంఘాల సభ్యులు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు, నవంబర్ 1 (శ్రీచక్ర):** దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని మహిళా సంఘాలు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ కు అందచేసిన రూ. 3 లక్షల విరాళానికి సంబంధించిన మెగా చెక్ ను శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మహిళా సంఘాల తరఫున జిల్లా సమాఖ్య సభ్యులు జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు సంబంధించిన 30 వేల సభ్యుల నుండి, ప్రతి సభ్యురాలి నుండి రూ.10 చొప్పున సేకరించి, మొత్తం రూ.3.00 లక్షలను ఫ్లాగ్ డే నిధికి అందజేయడం మహిళా సంఘాల సామాజిక బాధ్యతకు నిదర్శనమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకుని విరాళాలు అందచేయాలని కలెక్టర్ సూచించారు. తమ కుటుంబ సభ్యుడు సైనికుడిగా ఎదుర్కొంటున్న పరిస్థితిని చూస్తూ, సైనిక కుటుంబాలు ఎంతో బాధను అనుభవిస్తూ ఉంటాయని, ఆ కుటుంబాల్లో ఒకరిగా తనకు ఆ బాధ తెలుసు అని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు కూడా తమ వంతు సహకారం అందించాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ ఫండ్ కు విరాళాలు అందచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.



పి. రమణారెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. సీతా బాయి, కార్యదర్శి బి.ఏ. భాగ్యలక్ష్మి, ట్రెజరర్ జి. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పంటకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయాలి



### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నవంబర్ 01 (శ్రీచక్ర):** ప్రతి పంటకు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో ఈ క్రాప్ నమోదును కలెక్టర్ పరిశీలించి, రైతులతో సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రికార్డుల్లో నమోదైన పంటలు వాస్తవంగా పొలాల్లో సాగు చేయబడుతున్నాయా లేదా అని పరిశీలించారు.. పుల్లయ్య, లక్ష్మన్న రైతుల పొలాలను సందర్శించి ఉల్లిపాయ పంటను పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడి ప్రస్తుత పంట స్థితి, పెట్టుబడి, సాగు విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.

. ఉల్లిపాయ పంటను రైజ్డ్ బెడ్స్ (%ఘఱవంవ దీవ‌ం%) పద్ధతిలో సాగు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు..తద్వారా భారీ వర్షాలు , నీటి నిల్వల కారణంగా పంట నష్టం జరగకుండా ఉంటుందని కలెక్టర్ సూచించారు. పత్తి రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న కోత వివరాలను తెలుసుకున్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. మంచి నాణ్యత కలిగిన పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110



ధరగా కొనుగోలు జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు పత్తిని శుభ్రంగా, పొడిగా, సరిగా ప్యాక్ చేసి విక్రయించాలన్నారు. ఉల్లిపాయ, పత్తి పంటలను కోత అనంతరం సరిగా ఆరబెట్టడం ద్వారా మెరుగైన నాణ్యతతో మంచి ధరలు పొందవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి రుఫస్, హార్టికల్చర్ అధికారి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నవంబర్ 01 (శ్రీచక్ర):** విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో ఉన్న ఉర్దూ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా పాఠశాల లో ఉన్న కిచెన్ షెడ్ ను పరిశీలించారు. మెనూ ప్రకారం ఈరోజు ఏమి వంట చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారు చేసే సమయంలో శుచి, శుభ్రత పాటించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.

**విద్యార్థులతో విడిగా మాట్లాడిన కలెక్టర్**

పాఠశాలల తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులు, ఇతరులు ఎవరూ లేకుండా, ప్రత్యేకంగా విద్యార్థులను మాత్రమే గదిలో ఉంచి, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. అదే పద్ధతిలోనే పంచ లింగాల ఉర్దూ హై స్కూల్ లోని 6 వ తరగతి, 10



వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనాలు పెడుతున్నారా? భోజనాలు రుచిగా ఉంటున్నాయా? పాలు ఇస్తున్నారా? ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా చెప్తున్నారు? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. బాగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి



విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో ఉన్న సమస్యల గురించి హెడ్ మాస్టర్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అందుకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ బాబు, ఉర్దూ హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో నవంబర్ మాసంలో 2,37,904 మందికి రూ.103.82 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ



లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు, నవంబర్ 01 (శ్రీచక్ర):** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద నవంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 904 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.82 కోట్లు పంపిణీ



చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కర్నూలు మండలం పంచలింగాల గ్రామంలో నూర్జబి, బోయ పద్మావతి లకు వితంతువు పెన్షన్, ఖాజా హుస్సేన్, అజ్గర్ బాషా లకు వికలాంగుల పెన్షన్, మహబూబ్ బాషా కి వృద్ధాప్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, కర్నూలు ఎంపీ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.. అజ్గర్ బాషా కు వైకల్య పెన్షన్ అందచేస్తున్న సమయంలో వైకల్యం ఉన్న సర్టిఫికెట్ లు రైలు ప్రయాణం చేసే సమయంలో పోగొట్టుకున్నానని సర్టిఫికెట్ లు ఇప్పించాలని కలెక్టర్ గారిని కోరగా, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. పొలాలకు వెళ్లేందుకు దారులు కావాలని, మాదాసి, మదారి కురువలకు క్యాస్ట్ సర్టిఫికెట్ లు ఇవ్వాలని, భూ సమస్య లు పరిష్కరించాలని గ్రామ ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్ లను అందించేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు.. ఎన్ని లక్షల కోట్లకు చేరాయంటే..?

అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. దాదాపు రూ.1.95లక్షల కోట్లు జీఎస్టీ వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 4.6శాతం పెరిగాయి. 2024 అక్టోబర్ మాసంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.87లక్షలుగా ఉన్నాయి. సెంట్రల్ జీఎస్టీ (%జ+ూ%), స్టేట్ జీఎస్టీ (%ూ+ూ%), ఇంటిగ్రేటెడ్ %+ూ (×+ూ%) అన్నీ అక్టోబర్ నెలలో వృద్ధిని నమోదు చేయగా.. సెస్ వసూళ్లు మాత్రం తగ్గాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఏడు నెలల్లో (ఏప్రిల్-అక్టోబర్) మొత్తం జీఎస్టీ వసూళ్లు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2017లో జీఎస్టీని అమలు చేసినప్పటి నుంచి ఇదే అత్యధికం. భారత జీఎస్టీ వ్యవస్థ 2024-25లో రూ.22.08 లక్షల కోట్ల రికార్డు స్థూల వసూళ్లతో మైలురాయిని సాధించింది. ఇదిలా ఉండగా.. అక్టోబర్ నెలలో జీఎస్టీ రూ.1.87 లక్షల కోట్లు వసూలు జరిగాయి. ఆ మొత్తం 1.96 లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది ఆగస్టులో ఈ మొత్తం రూ.1.86 లక్షలు కోట్లు వసూలవగా.. సెప్టెంబర్‌లో 1.89 లక్షలు కోట్లుగా నమోదైందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు తెలిపాయి. గతేడాదితో పోల్చినప్పుడు 4.6 శాతం వృద్ధి నమోదైంది. అయితే, గడిచిన నెలలతో పోల్చి చూస్తే సగటున 9 శాతం వృద్ధి కంటే తక్కువ నమోదైంది. అక్టోబర్ జీఎస్టీ వసూళ్లలో రూ.1.45 లక్షల కోట్లు దేశీయ వినియోగం నుంచి.. దిగుమతులపై సుంకాల ద్వారా రూ.50,884 కోట్లు వచ్చాయి. జీఎస్టీ రిఫండ్స్ రూ.26,934 కోట్లు మినహాయిస్తే.. నికర జీఎస్టీ వసూళ్లు రూ.1.69 లక్షల కోట్లుగా నమోదయ్యాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇదిలా ఉండగా.. దసరా సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే.




చాలా వస్తువులపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దాంతో దసరా నవరాత్రి, దీపావళి దీపావళి సమయంలో భారీగా కొనుగోళ్లు జరిగాయి. జీఎస్టీ రేట్ల సవరణ తర్వాత వినియోగదారుల నుంచి డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది వినియోగం మరో పదిశాతానికిపైగా పెరిగే అవకాశాలున్నాయి. దాంతో అదనంగా రూ.20లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్, పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం జీఎస్టీ వసూళ్లు పెరిగేందుకు కారణమని వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో సాగుతున్నాయనేందుకు ఇది సానుకూలమని సూచికని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ పేర్కొన్నారు.

# మీ కంట్రోల్‌లోనే ఉన్నారా?



ఈ స్మార్ట్ యుగంలో మీరు మీ కంట్రోల్‌లో ఉన్నారని భావిస్తున్నారా! మీరు భ్రమల్లో పరిభ్రమిస్తున్నట్టే!! డిజిటల్ దునియాలో ట్రెండింగ్ ఐటమ్ ఏంటో తెలుసా? మీరే!! కృత్రిమ మేధ వికృత క్రీడలో మీరో సేల్డ్ ప్రొడక్ట్! ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఉంది. మిమ్మల్ని అమ్మేసిన విషయం మీక్కూడా తెలియదు! ఇటీవల విడుదలైన సినిమా ఈ విషయాన్ని క్లియర్‌గా చూపించింది. క్షణాల్లో మన పనులు చక్కబెడుతున్న ఏఐ మిమ్మల్ని రింగ్ మాస్టార్‌లా ఆడిస్తుందన్నది నిజం. కావాలంటే చెక్ చేసుకోండి.. గూగుల్ మీ ఆసక్తులకు తగ్గ వస్తువులకు సంబంధించిన నోటిఫికేషన్లు పంపిస్తుంది కదా! ఎప్పుడో ఏడాది కిందట దిగిన ఫొటోలు.. మళ్లీ రీక్యాప్ చేస్తుంది కదా! ఈ ఉదాహరణలు చాలు అరచేతిలో ఒదిగిపోయిన ఫోన్‌లో మీ జీవితమంతా ఇమిడిపోయిందని చెప్పడానికి. 'గోడలకు చెవులుంటాయ్' పాత సామెత! కానీ, ఇప్పుడు జేబులో ఉన్న ఫోనో.. ఒడిలో ఉన్న ల్యాపీనో వింటుందేమోనని సందేహించాల్సిందే! మైక్రోఫోన్, బిల్ట్‌ఇన్ కెమెరా.. ఈ రెండూ దేంట్లో ఉన్నా పరేషానే! ఇవి వాటంతట అవి మీ జీవితంలోకి ప్రవేశించవు. అవగాహనా రాహిత్యంతో మీరిచ్చే పర్మిషన్లు వాటిని యాక్టివేట్ చేస్తాయి. మనం పడుకున్నప్పుడు కూడా అవి మనల్ని గమనిస్తూ ఉంటాయి. మన మాటలు వింటుంటాయి. మన ఇన్‌బాక్స్‌లో మేసేజ్‌లను చదివేస్తాయి. మన టైమ్ బాగోకపోతే.. 'కంట్రోల్' సినిమాలో లాగా మనకు తెలియకుండానే మెసేజ్‌లకు రిట్కప్లైలు కూడా ఇచ్చేస్తుంటాయి.

మన కమాండ్‌తో పనిచేసే గ్యాడ్జెట్ కేవలం యంత్రం అనుకుంటే పొరపాటే! ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఏం ఆలోచించకుండా పర్మిషన్స్ ఇచ్చేస్తుంటాం. విశేష అనుమతులు పొందిన ఏఐని ఆసరాగా చేసుకొని హ్యాకర్లు రకరకాల విన్యాసాలకు పాల్పడుతుంటారు. మీ ముఖాన్ని ఫేక్ చేయొచ్చు, మీ మాటల్ని వింటూ కరెక్ట్‌గా మిమిక్రీ చేయొచ్చు! ఈ రెండూ ఫేక్ చేయగలితే మీ పరిస్థితి 'కంట్రోల్' సినిమాలో కథానాయికలా మారిపోతుంది. దీనికి విరుగుడు డిజిటల్ డిటాక్షన్ మాత్రమే! స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని ఎంత తగ్గించుకుంటే మీరు అంత సేఫ్‌గా ఉన్నట్టు. యాప్‌లు ఇన్‌స్టాల్ చేసేటప్పుడు, వెబ్ సర్వీస్‌లు వినియోగించే ముందు టర్మ్స్ అండ్ కండీషన్స్ ఓపికగా చదవాలి! ఆ ఏం చదువుతాంలే అని ఓకే.. ఓకే.. అనుకుంటూ వెళ్లిపోతే, అసలుకే ఎసరొస్తుంది. సదరు యాప్‌లు, వెబ్ సర్వీస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతూ మిమ్మల్ని వాటి కంట్రోల్‌లోకి తీసుకుంటాయి. అలా జరగొద్దంటే.. ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసే క్రమంలో 'ఓకే' అనేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాదని సామాజిక మాధ్యమాల్లో దుమ్మురేపాలన్న ఆలోచన ధోరణిని తగ్గించుకోవాలి. ఏఐ విప్లవాత్మకంగా విస్తరిస్తున్న తరుణంలో ఫోన్‌ను ఎడాపెడా వాడేసే సంస్కృతిని తగ్గించుకోవాలి. డిజిటల్ అక్షరాస్యత తప్పనిసరి. సమస్య ఏదైనా కుటుంబసభ్యులతో పంచుకోవాలి. లేదంటే.. 'కంట్రోల్' సినిమాలోని కథానాయికలా వర్చువల్ వరల్డ్‌కు సరెండర్ అవ్వాల్సి వస్తుందని గుర్తుంచుకోండి.

# పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్..!




భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర..!ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభంకానున్నది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. దివ్యదక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లంగ యాత్ర పేరుతో స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలో ప్రయాణం నవంబర్ 6న ప్రారంభం కానున్నది. టూర్ ప్యాకేజీలో తొమ్మిదిరోజులు, ఎనిమిది రాత్రుల పాటు పర్యటన కొనసాగుతున్నది. ప్యాకేజీలో తిరువణ్ణామలైలోని అరుణాచలం, రామేశ్వరంలోని రామేశ్వరస్వామి, మధురైలో మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, త్రివేండ్రంలో అనంతపద్మనాభ స్వామి ఆలయం, తిరుచ్చిలో రంగనాథస్వామి, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఈ టూర్ ప్యాకేజీలో పర్యటన హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగులో, కావలి, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలోనూ రైలు ఆగుతుంది. ఇక పర్యటన భారత్ గౌరవ్ టూరిజం రైలులో కొనసాగుతుంది.

### పర్యటన కొనసాగేదిలా..

కార్తీక మాసం ప్రత్యేక దివ్య దక్షిణ్ యాత్ర తొలిరోజు నవంబర్ 6న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదలువుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పర్యాణికులు భారత్ గౌరవ్ రైలులో మొదలవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బోనగిరికి చేరుతుంది. రోజురోజు వేకువ జామున 1.20గంటలకు కావలి రైల్వేస్టేషన్‌కు రైలు వెళ్తుంది. ఉదయం 7.30 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. ఆ తర్వాత హెూటల్‌కు చేరుకొని దర్శనాలు పూర్తి చేసుకుంటారు. రాత్రి 10గంటలకు స్టేషన్‌కు చేరుకొని రామేశ్వరానికి ప్రయాణమవుతారు. మూడోరోజు ఉదయం 6.30 గంటలకు కుడాల్‌నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. రామేశ్వర స్వామి దర్శనంతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలకు వీక్షించేందుకు వెళ్తారు. రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగో బస్సు ద్వారా మధురైకి బయలుదేరుతారు. అక్కడ మీనాక్షి అమ్మవారి ఆలయంలో దర్శనాలు చేసుకుంటారు. సాయంత్రం వరకు షాపింగ్ చేసుకోవచ్చు. రాత్రి 11.30గంటలకు కన్యాకుమారికి వెళ్లేందుకు కుడాల్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్తారు. ఐదోరోజు కన్యాకుమారి చేరుకొని హెూటల్‌కు వెళ్తారు. ఆ తర్వాత రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్‌ని సందర్శిస్తారు. రాత్రికి కన్యాకుమారిలోనే బస ఉంటుంది. ఆరో రోజు కన్యాకుమారి నుంచి కొచ్వెల్లి చేరుకొని త్రివేండ్రం చేరుకొని అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వెళ్తారు. ఆ తర్వాత కొచ్వెల్లికి చేరుకొని తిరుచిరాపల్లికి వెళ్తారు. ఏడో రోజు శ్రీరంగం చేరుకొని ఆలయానికి వెళ్తారు. లంచ్ చేసుకొని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూరుకి వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. ఎనిమిదో రోజు ఉదయం 8 గంటలకు రేణికుంట చేరుతారు. తొమ్మిదో రోజు వేకువ జామున 2.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

### మూడు కేటగిరిలు.. ప్యాకేజీ ధరలు ఇవే..

ఈ కార్తీక మాసం స్పెషల్ టూర్ ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందిస్తున్నది. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయి. స్లీపర్ కేటగిరికి రూ.14,250, థర్డ్ ఏసీకి రూ.21,900, సెకండ్ ఏసీకి రూ.28,450 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్, హెూటల్‌లో బస, బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి. ఇక పర్యాటకులందరికీ ఇన్సురెన్స్ ఉంటుంది. స్లీపర్ కేటగిరిలోని పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. అలాగే, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. థర్డ్ ఏసీలోని వారికి ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం కల్పిస్తారు. కంఫర్ట్ కేటగిరిలోని అందరికీ ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనంలో ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో బుక్ చేసుకునేందుకు %ఱతీష్‌ష్‌శీబతీఱం.ఎ.షశీఎ% వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది. లేకపోతే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని రైల్వేస్టేషన్లలోని కార్యాలయాల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

# చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?

అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# ఊగిసలాటలో మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లలో లాభనష్టాల దోబూచులాటలు కొనసాగుతున్నాయి. గతకొద్ది రోజులుగా పడుతూలేస్తూ పయనిస్తున్న సూచీలు.. గడిచిన వారం కూడా అదేదారిలో నడిచాయి. మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాడారు. అయినప్పటికీ ఆఖర్లో పెట్టుబడులకే పెద్దపీట వేశారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 685.68 పాయింట్లు లేదా 0.86 శాతం బలపడి 79,802.79 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 223.85 పాయింట్లు లేదా 0.93 శాతం పుంజుకొని 24,131.10 దగ్గర స్థిరపడింది. ఈ వారం విషయానికొస్తే.. రష్యా-ఉక్రెయిన్ ఉద్రిక్తతలు, గౌతమ్ అదానీ లంచం కేసు, విదేశీ మదుపరుల పెట్టుబడులు ప్రధానంగా ట్రేడింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో దేశ జీడీపీ గణాంకాలు నెమ్మదించడంపై మార్కెట్ రియాక్షన్ కీలకం కానున్నది. అంతేగాక నవంబర్ నెల వాహన విక్రయాలు ఆటో షేర్లపై ప్రభావం చూపవచ్చు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు కూడా ముఖ్యమే. అమెరికాలో పెరిగిన ద్రవ్యోల్బణం, ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లపై ఊహాగానాలనూ తోసిపారేయలేమన్న అంచనాలున్నాయి. దీంతో ఒడిదొడుకులు ఈ వారం కూడా తప్పవనే అనిపిస్తున్నది. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# మన వంటింట్లో ఉండే ఈ పదార్థాలతోనే కొలెస్ట్రాల్‌ను కడిగేసినట్లు క్లీన్ చేసుకోవచ్చు

రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉంటే గుండెకు ఎంతో కీడు చేస్తాయి. మనం తినే ఆహారాల వల్లే చాలా వరకు రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోతుంటాయి. ముఖ్యంగా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్, శాచురేటెడ్ కొవ్వులను అధికంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ పేరుకుపోయి దాంతో గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ బారిన పడతారు. అలాగే ఫైబర్ తక్కువగా తిన్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే కొన్ని రకాల ఆహారాలను రోజువారి దినచర్యలో భాగంగా తీసుకుంటే అధిక కొలెస్ట్రాల్ సమస్య నుంచి బయట పడవచ్చు. పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల అవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి. దీంతోపాటు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి.



### వెల్లుల్లి

మనం ఆహారంలో భాగంగా వెల్లుల్లిని అప్పుడప్పుడు తింటుంటాం. అయితే శరీరంలోని కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ లెవల్స్‌ను తగ్గించడంలో వెల్లుల్లి ఎంతగానో ఉపయోగపడుతుంది. వెల్లుల్లిని రోజూ ఉదయం పరగడుపునే 2 రెబ్బలను తింటుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో ఎల్‌డీఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను, ట్రై గ్లిజరైడ్స్‌ను తగ్గించగలదు. కనుక దీన్ని ఆహారంలో భాగం చేసుకోవాలి. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కనుక రోజూ పరగడుపునే 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినడం అలవాటు చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

### అల్లం

మనం తరచూ అల్లాన్ని కూడా వంటల్లో ఉపయోగిస్తుంటాం. దీన్ని పలు రకాల కూరలు, సూప్స్‌తోపాటు టీలోనూ వేస్తుంటాం. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అల్లం గుండె సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం అల్లం శరీరంలోని ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తుంది. ఓవరాల్‌గా లిపిడ్ ప్రొఫైల్స్‌ను మెరుగు పరుస్తుంది. కరెంట్ ఫార్మాసూటికల్ డిజైన్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ అల్లాన్ని ఏదో ఒక విధంగా తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### పసుపు..


పసుపును కూడా మనం వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇది కూడా కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించగలదు. పసుపులో ఉండే కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం మనకు ఎంతో మేలు చేస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల పసుపును తింటే గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. రోజూ రాత్రి పాలలో పసుపు కలుపుకుని తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అలాగే శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో మెంతులు కూడా ఎంతో పనిచేస్తాయి. మెంతులను రాత్రి నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే మేలు జరుగుతుంది. అదేవిధంగా దాల్చినచెక్క నీళ్లను తాగుతున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. దీంతో గుండె సైతం ఆరోగ్యంగా ఉంటుంది.

# టీ కన్సల్ట్ సదస్సులో 117 ఒప్పందాలు: మంత్రి శ్రీధర్ బాబు



ఆవిష్కర్తలతో పెట్టుబడుదారులను కలిపే సహకార సదస్సు-2024లో 117 ఒప్పందాలు కుదరడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రశంసించారు. టీ కన్సల్ట్ సంస్థ ఆధ్వర్యంలో టీ హబ్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ఆయన శనివారం ప్రారంభించారు. ఆవిష్కర్తలు, పెట్టుబడిదారులను కలిపే ఈ కార్యక్రమం అభివృద్ధికి నూతన మార్గాల అన్వేషణకు సహాయ పడుతున్నదని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. పాలసీ మేకర్లు, ఆవిషర్తలు, పరిశ్రమ నేతలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి సదస్సు ఏర్పాటులో తీవ్రంగా శ్రమించిన టీ కన్సల్ట్ సంస్థ వ్యవస్థాపకుడు సందీప్ మక్తాలను మంత్రి అభినందించారు. కొత్త ఒప్పందాలతో పారిశ్రామిక ప్రగతి దూసుకుపోనున్నదని మంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

# ఏటీఎమ్ నుంచి పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా ఇది కదా గుడ్ న్యూస్ అంటే




దేశంలో ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ ఖాతా ఉంటుందనే విషయం తెలిసిందే. ఉద్యోగి జీతంలో కొంత మొత్తాన్ని పీఎఫ్ ఖాతాలో జమ చేస్తుంటారు. ఇందుకు వడ్డీని కూడా అందిస్తుంటారు. అయితే పీఎఫ్ ఖాతాలో ఉన్న డబ్బును విత్‌డ్రా చేసుకునే విధానాన్ని మరింత సులభతరం చేసేలా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. ఉద్యోగం చేసే ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందనే విషయం తెలిసిందే. ప్రతీ నెల ఉద్యోగి జీతంలో 12 శాతాన్ని ప్రతీ నెల పీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. యజమాని కంపెనీ కూడా అదే మొత్తంలో జమ చేస్తుంది. పీఎఫ్ ఖాతా అనేది మంచి పొదుపు పథకంలాగా పనిచేస్తుంది. ఇందులో డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీ లభిస్తుంది. ఉద్యోగులకు ఉన్నపలంగా డబ్బు అవసరపడితే ఈ మొత్తాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించారు. సాధారణంగా పీఎఫ్ అకౌంట్‌లో ఉన్న డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి పెద్ద ప్రాసెస్ ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల పనిదినాల తర్వాత అకౌంట్‌లోకి డబ్బు జమ అవుతుంది. ఇదంతా పెద్ద ప్రాసెస్ అయితే ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. సేవింగ్స్ ఖాతా నుంచి ఏటీఎమ్ ద్వారా డబ్బులు విత్ డ్రా చేసుకునే విధంగా పీఎఫ్ ఖాతాలో డబ్బులు విత్‌డ్రా చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకున్నారు. ఇందులో భాగంగానే ఈపీఎఫ్‌వో 3.0 పథకం కింద పీఎఫ్ ఖాతాదారుల కోసం కొత్త సౌకర్యాలను తీసుకువస్తోంది. 3.0 కింద, ఖాతాదారులకు త్వరలో ఏటీమ్ కార్డును పోలిన ఒక కార్డును ఇవ్వనున్నారు. దీని సహాయంతో ఈపీఎఫ్ఓ మెంబర్స్ పీఎఫ్ ఖాతా నుంచి ఏటీఎమ్ నుంచి డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. భారత ప్రభుత్వం త్వరలోనే ఈపీఎఫ్ఓ 3.0 విధానాన్ని అమలు చేయాలని చూస్తోంది. వచ్చే ఏడాది మే-జూన్ నాటికి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఉద్యోగులు పీఎఫ్ మొత్తాన్ని చాలా సులభంగా పొందొచ్చు. అయితే ఇందుకోసం ముందుగా ఏదైనా దరఖాస్తు చేసుకోవాలా.? ఏ అంశాల ఆధారంగా పీఎఫ్ అమౌంట్‌ను అందిస్తారు. లాంటి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ కొత్త విధానానికి సంబంధించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# సక్సెస్ అంటే ఇది కదరా మామ రూ.10 వేలతో 32 వేల కోట్ల సామ్రాజ్యం

దేశవ్యాప్తంగా వివాహాల సీజన్ జోరందుకుంది. ముఖ్యంగా భారతీయ వివాహాలు సాంప్రదాయ దుస్తుల గురించి ఆలోచిస్తున్నప్పుడు మన్యవర్ బ్రాండ్ ఇమేజ్ గుర్తుకు వస్తుంది. ఈ ప్రతిష్టాత్మక బ్రాండ్‌ను రవి మోడీ స్థాపించారు. అతను తన సంస్థ వేదాంత్ ఫ్యాషన్స్ ద్వారా సాంప్రదాయ భారతీయ ఫ్యాషన్‌లో ఒక సామ్రాజ్యాన్ని నిర్మించాడు. అతని సక్సెస్ స్టోరీ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. వేదాంత్ ఫ్యాషన్స్ 2002లో కోల్‌కతాలో స్థాపించారు. ఈ కంపెనీ మాన్యవర్, మోహే, మంథన్, మెబాజ్, త్వమేవ్ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ద్వారా అమ్మకాలు సాగిస్తుంది. మోడీ నాయకత్వంలో కంపెనీ కొత్త శిఖరాలకు చేరుకుంది. 2022లో విజయవంతమైన ఐపీఓకు వెళ్లడంతో ఈ విజయం బ్రాండ్ ప్రాముఖ్యతను పెంచడమే కాకుండా భారతదేశంలోని అత్యంత సంపన్న వ్యక్తులలో ఒకరిగా మోడీని చేసింది. రవి మోడీ వ్యవస్థాపక ప్రయాణం చాలా నిరాడంబరంగా ప్రారంభమైంది. 13 సంవత్సరాల వయస్సులో అతను తన తండ్రి బట్టల దుకాణంలో సేల్స్‌పర్సన్‌గా పని చేయడం ప్రారంభించాడు. కొన్ని సంవత్సరాల తరువాత అతను తన సొంత వ్యాపారం ప్రారంభించటానికి తన తల్లి నుంచి రూ. 10,000 అప్పు తీసుకున్నాడు. అలాగే చివరికి వేదాంత్ ఫ్యాషన్స్‌ని స్థాపించాడు. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ మాన్యవర్ షోరూమ్స్‌ను స్థాపించాడు. అలా పెళ్లి, పండుగ దుస్తులకు కొనుగోలు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌గా స్థిరపడింది. మాన్యవర్ షోరూమ్‌లో కుర్తాలు, షేర్వాణీలు, జాకెట్లు, లెహంగాలు, చీరలు కొనుగోలుకు అందుబాటులో ఉంటాయి. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ, రణవీర్ సింగ్, అలియా భట్, కార్తీక్ ఆర్యన్ వంటి బాలీవుడ్ ప్రముఖులు ఈ బ్రాండ్ యాడ్స్ చేయడంతో మాన్యవర్ ద్వారా బ్రాండ్ మరింత ప్రజాదరణ పొందింది. వేదాంత్ ఫ్యాషన్స్ భారతదేశంలోని 248 నగరాల్లో 662 దుకాణాలు, 16 అంతర్జాతీయ అవుట్‌లెట్‌లతో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రస్తుతం కంపెనీ విలువ రూ.32,000 కోట్లు కాగా , మోదీ వ్యక్తిగత నికర విలువ దాదాపు రూ.28,000 కోట్లకు చేరుకుంది. ఏప్రిల్ 2023 నాటికి అతను భారతదేశంలోని అత్యంత ధనవంతుల జాబితాలో 64వ స్థానంలో, ఫోర్బ్స్‌కు సంబంధించిన ప్రపంచ బిలియనీర్ల జాబితాలో 1,238వ స్థానంలో ఉన్నాడు.

# ఆసియా అభివృద్ధి బ్యాంకు వద్ద కేంద్రం 98 మిలియన్ల రుణం ఎందుకంటే




ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) వద్ద కేంద్ర ప్రభుత్వం 98 మిలియన్ డాలర్ల రుణం తీసుకున్నది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపు కోసం కేంద్రం ఈ రుణం తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ శుక్రవారం ప్రకటించింది. హార్టికల్చర్ పంటల దిగుబడి పెంపునకు.. ఆయా పంటలకు చీడ పీడల నివారణకు ఈ రుణం ఉపయోగిస్తామని ఆర్థికశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 'బిల్డింగ్ ఇండియా'స్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్' అనే అంశంపై జరిగిన ఒప్పందం మీద ఆర్థిక శాఖ ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శి జుహీ ముఖర్జీ, ఏడీబీ ఇండియా ప్రతినిధి కైవై యేయో సంతకాలు చేశారు. ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత జూహీ ముఖర్జీ స్పందిస్తూ.. 'రైతులకు ఆరోగ్యకరమైన పంటల దిగుబడి పెంచడానికి ఏడీబీ నిధులను వినియోగిస్తాం' అని పేర్కొన్నారు. భారత్ ఆత్మ నిర్బర్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్ (సీపీపీ) కింద ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఏడీబీ ప్రతినిధి కైవే యేయో తెలిపారు.

# ఏడు నెలల్లో 50 శాతం పెరిగాయ్ పసిడి రుణాలకు ఫుల్ డిమాండ్: ఆర్బీఐ



బంగారంపై రుణాలు తీసుకునేవారి సంఖ్య భారీగా పెరిగారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడు, అత్యవసర అవసరాలకోసం బంగారమే పరమావధిగా కనిపిస్తున్నది. సామాన్యుడి నుంచి సంపన్నవర్గాల వరకు బంగారం ఉంటేచాలు బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలకాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు కూడా ఈ రుణాలపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థను కూడా నెలకొల్పాయి. దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గడిచిన ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతం మేర పెరిగాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అక్టోబర్ 18, 2024 నాటికి పసిడి రుణాలు రూ.1,54,282 కోట్లుగా ఉన్నాయి. మార్చి 2024 నాటికి మొత్తం బంగారం రుణాలు రూ.1,02,562 కోట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైనదాంతో పోలిస్తే గోల్డ్ లోన్లు 56 శాతం అధికమయ్యాయి. గడిచిన ఏడు నెలల్లో బంగారం రుణాలు రాకెట్ వేగంతో దూసుకుపోయాయని, ఇందుకు ప్రధాన కారణం ఎన్‌బీఎఫ్‌సీ సంస్థలు అన్‌సెక్యూర్డ్ లోన్ల కంటే సెక్యూర్డ్ లోన్లపై ప్రత్యేక దృష్టి సారించడం వల్లనే పెరిగాయని బ్యాంకర్ వెల్లడించారు. అలాగే బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోవడంతో రుణ గ్రహీతలు బంగారాన్ని తాకట్టుపెట్టుకొని ఇతర రుణాలను తీర్చుకుంటున్నారని తెలిపారు. పసిడి రుణాల పాలసీలు, విధానాల్లో లోపాలు ఉంటే వచ్చే మూడు నెలల్లో సరిదిద్దుకోవాలని గత నెలలో రిజర్వు బ్యాంక్ అన్ని బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలకు సూచించింది.


**గృహ రుణాలు కూడా..**

బంగారం రుణాలతోపాటు గృహ రుణాలకు కూడా డిమాండ్ నెలకొన్నది. గత నెల చివరినాటికి దేశవ్యాప్తంగా రూ.28.7 లక్షల కోట్ల గృహ రుణాలు తీసుకున్నారు. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 12.1 శాతం పెరిగాయి. దీంతోపాటు క్రెడిట్ కార్డు ద్వారా తీసుకునే రుణాలు ఏడాది ప్రాతిపదికన 9.2 శాతం ఎగబాకి రూ.2.81 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆన్‌లైన్ ద్వారా జరిపే లావాదేవీలు అధికంగా ఉండటం ఇందుకు కారణమని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది.

**వ్యక్తిగత రుణాలకు దూరం**

బంగారం రుణాలతో పోలిస్తే వ్యక్తిగత రుణాలు తీసుకునేవారు తగ్గుముఖం పడుతున్నారు. ముఖ్యంగా ఈ రుణాలపై రిజర్వు బ్యాంక్ షరతులు విధించడంతో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు ఇవ్వడానికి జంకుతున్నాయి. ఇటీవలకాలంలో దేశవ్యాప్తంగా వ్యక్తిగత రుణాలు మొండి బకాయిలు అధికంగా ఉండటంతో సెంట్రల్ బ్యాంక్ పలు కీలక చర్యలు తీసుకున్నది. దీంతో వ్యక్తిగత రుణాలు 3.3 శాతం తగ్గాయని తెలిపింది. మొత్తంమీద బ్యాంకింగ్ రుణాలు 4.9 శాతం అధికమై రూ.172.4 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

# అత్యధికంగా మహిళా ఐటీఆర్ దాఖలు చేసిన రాష్ట్రం ఏదో తెలుసా అన్ని రాష్ట్రాల్లో అదొక్కటి మాత్రం కామన్ పాయింట్



2019-20 నుండి భారతదేశంలో మహిళల ఆదాయపు పన్ను ఫైలర్లు 25% పెరిగారు. మహారాష్ట్ర అత్యధిక వాటాను కలిగి ఉన్నట్లు తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నివేదక విడుదల చేసింది. మహారాష్ట్రలో అత్యధికంగా 6.88 లక్షల మంది మహిళా ఐటీఆర్ దాఖలు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ నివేదక విడుదల చేసింది. 2019-20లో 29.94 లక్షల నుండి 2023-24లో 36.83 లక్షలకు పెరిగింది. మహారాష్ట్ర జాతీయ సగటు కంటే 23 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఐటిఆర్ వెబ్‌లో 4.62 లక్షల మంది మహిళలు చేరడంతో ఉత్తరప్రదేశ్ తర్వాతి స్థానంలో ఉంది. ఆ రాష్ట్రం 29 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2019-20లో 15.81 లక్షల నుండి 2023-24లో 20.43 లక్షలకు పెరిగింది. 24 శాతం జంప్‌తో 4.41 లక్షల మంది మహిళా ఐటీఆర్ ఫైలర్లతో గుజరాత్ మూడో స్థానంలో నిలిచింది. 2023-24లో, అత్యధిక మహిళా ఐటీఆర్ దాఖలు చేసిన రాష్ట్రంగా మహారాష్ట్ర (36.83 లక్షలు), గుజరాత్ (22.50 లక్షలు), ఉత్తరప్రదేశ్ (20.43 లక్షలు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అత్యల్ప మూడు ప్రాంతాలు లడఖ్ (205)బీ లక్షద్వీప్ (1,125), మిజోరం (2,090) ఉన్నాయి. అయితే బీజేపీ పాలిత రాష్ట్రాలు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో అధికంగా మహిళలు ఐటీఆర్ దాఖలు చేయడం విశేషం 2019-20లో కూడా ఈ రాష్ట్రాలు %-% మహారాష్ట్ర (29.94 లక్షలు), గుజరాత్ (18.08 లక్షలు), ఉత్తరప్రదేశ్ (15.81 లక్షలు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి లడఖ్ (30), మిజోరం (1,068), లక్షద్వీప్ (1,108) చివరి మూడు స్థానాల్లో ఉన్నాయి. లడఖ్‌లో మహిళా ఐటీఆర్ ఫైలర్ల పెరుగుదల శాతం పరంగా అతిపెద్ద జంప్‌ను చూసింది. 2019-20లో యూనియన్ టెరిటరీలో కేవలం 30 మంది మహిళా ఐటీఆర్ ఫైలర్లు ఉన్నారు. ఇది 2023-24లో 205కి దాదాపు ఏడు రెట్లు పెరిగింది. 2021-22లో లో 269 మంది మహిళా ఐటీఆర్ దాఖలు చేసే వారి సంఖ్య గరిష్ట స్థాయికి చేరుకుంది. మిజోరంలో, 2019-20 (1,068), 2023-24 (2,090) మధ్య మహిళా దాఖలు చేసే వారి సంఖ్య రెట్టింపు అయింది. వారి ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేసే వ్యక్తుల సంఖ్యలో స్థిరమైన పెరుగుదల, విస్తరిస్తున్న పన్ను బేస్ కనిపిస్తుంది. అనేది ఒక వ్యక్తి ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన ఆదాయ వివరాలు.. అటువంటి ఆదాయంపై చెల్లించిన పన్నులు ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయబడే నిర్దేశిత ఫారమ్.. ఇది క్యారీ-ఫార్వర్డ్ ఆఫ్ లాస్, క్లెయిమ్ రీఫండ్‌ను ఆదాయపు పన్ను శాఖ నుండి కూడా అనుమతిస్తుంది. నిర్దిష్ట మినహాయింపులు తగ్గింపులను పరిగణనలోకి తీసుకునే ముందు, గరిష్ట మినహాయింపు పరిమితిని మించి ఆదాయం ఉన్న ప్రతి వ్యక్తికి వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయడం తప్పనిసరి.

# దూసుకెళ్తున్న భారత్ చరిత్రలో మొదటి సారిగా రూ. 1 ట్రిలియన్‌కు చేరుకున్న నిధుల సేకరణ



క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ మార్గం ద్వారా నిధుల సేకరణ క్యాలెండర్ ఇయర్ 2024 (24)లో రూ. 1 ట్రిలియన్ (లక్ష కోట్లు) మార్కును దాటింది.. ఈ మార్గం ద్వారా చరిత్రలో ఎన్నడూ లేని అత్యధిక మొత్తం.. ప్రస్తుత సంవత్సరంలో వచ్చింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ డేటా ప్రకారం..24లో ఇప్పటివరకు 80 కంపెనీలు రికార్డు స్థాయిలో రూ. 1.13 ట్రిలియన్‌లను సేకరించాయి.. ఇది 23లో 35 కంపెనీలు రూ. 38,220 కోట్లను సేకరించిన అదే కాలంతో పోలిస్తే మూడు రెట్లు అధికం. 20లో 25 కంపెనీలు మార్గం ద్వారా రూ. 80,816 కోట్లను సమీకరించినప్పుడు మునుపటి గరిష్ట స్థాయి కంటే.. ఎక్కువగా ఉన్నట్లు చూపిస్తోంది. రియల్ ఎస్టేట్ డెవలపర్ గోద్రేజ్ ప్రాపర్టీస్, కేబుల్ వైర్ ఫర్మ్ ఇండస్ట్రీస్ ప్రస్తుత / ఓపెన్ లను (విజయవంతంగా అమలు చేస్తే) పరిగణనలోకి తీసుకుంటే, మొత్తం రూ. 8,000 కోట్లు,24లో మార్గం ద్వారా సేకరించిన మొత్తం రూ. 1.21 ట్రిలియన్ మార్క్ డేటా చూపిస్తుంది. "సెకండరీ మార్కెట్‌లకు 24 మంచి సంవత్సరం, పుష్కలమైన లిక్విడిటీ మధ్య నిధులను సేకరించడానికి ప్రమోటర్లకు గొప్ప సంవత్సరం. చాలా మంది ప్రమోటర్లు అలానే చేసారు సెకండరీ మార్కెట్‌లలోని తేలికను వారి ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారు. భవిష్యత్ ఉపయోగం కోసం నిధులను సేకరించారు" అని స్వతంత్ర మార్కెట్ విశ్లేషకుడు అంబరీష్ బలిగా వివరించారు. అంతకుముందు నవంబర్‌లో, వోకార్డ్, వరుణ్ బెవరేజెస్, జొమాటో కూడా రూ. 17,000 కోట్లను సమీకరించాయి. ప్రస్తుత నెలలో ఇప్పటివరకు సేకరించిన మొత్తం రూ. 25,000 కోట్లకు (గోద్రెజ్ ప్రాపర్టీస్ %-% కెఇఐ ఇండస్ట్రీస్ క్యూఐపిలతో సహా) ఇది రెండవ అత్యధిక మొత్తం. ఒక్క నెలలో గరిష్ట స్థాయికి చేరింది. అక్టోబర్ 2024 వరకు 77 కంపెనీలు క్యూఐపి మార్గం ద్వారా రూ.96,321 కోట్లు సమీకరించాయి. అంతకుముందు ఆగస్టు 2020లో, మొత్తం ఆరు కంపెనీలు రూ. 39,032 కోట్లను సేకరించాయి.. ఇది ఒక్క నెలలో %ఉ్యూ%ల ద్వారా సేకరించిన అత్యధిక మొత్తం డేటా చూపిస్తుంది.

**నిధుల విస్తరణ..**

మార్గం ద్వారా నిధులను సేకరించిన చాలా కంపెనీలు ఆదాయాన్ని ప్రధానంగా తిరిగి చెల్లింపు లేదా ముందస్తు చెల్లింపు కోసం ఉపయోగించాలని భావిస్తున్నాయి.. తద్వారా వృద్ధి అవకాశాలను ఉపయోగించుకునేందుకు సంబంధిత బ్యాలెన్స్ షీట్‌లను బలోపేతం చేస్తాయి. అంతే కాకుండా, ఈ కంపెనీలు సేకరించిన ఆదాయాన్ని మూలధన వ్యయం, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కూడా ప్లాన్ చేస్తున్నాయి. "తరచుగా బుల్లిష్ మార్కెట్ల ఉత్పత్తిగా పరిగణిస్తారు.. వాల్యుయేషన్లు ఎక్కువగా ఉన్నప్పుడు, మార్కెట్లు పైకి వెళ్లినప్పుడు లు వృద్ధి చెందుతాయి. ఎందుకంటే వ్యాపారాలు కనిష్ట పలుచనతో ఈక్విటీని పెంచుకోవడానికి ఇది ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుంది" అని ఈక్వెంటిస్ వెల్త్ అడ్వైజరీ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ గోయెల్ అన్నారు. యొక్క రూ. 8,500 కోట్ల ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో అతిపెద్ద ఇష్యూలలో ఒకటి. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్ కంపెనీ ఆదాయాన్ని డార్క్ స్టోర్స్, వేర్‌హౌస్‌ల ఏర్పాటు, నిర్వహణ కోసం ఖర్చుల కోసం ఉపయోగించాలని ప్రతిపాదిస్తుంది.. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాఫ్ట్‌వేర్, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధితో సహా వ్యాపార సమర్పణలు, సాంకేతిక అవస్థాపన, సామర్థ్యాలలో పెట్టుబడి అంతటా ప్రకటనలు, మార్కెటింగ్, బ్రాండింగ్ కార్యక్రమాల కోసం.. ప్రయత్నిస్తుంది. గోద్రెజ్ ప్రాపర్టీస్, మరోవైపు, భూమి/లేదా భూమి అభివృద్ధి హక్కుల సేకరణ కోసం అలాగే.. సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం రూ. 6,000 కోట్ల ని ప్రారంభించింది.

**ముందుకు అదానీ..**

ఇదిలా ఉండగా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఆగస్టులో %ఉ్యూ% ద్వారా రూ. 8,373 కోట్లను సమీకరించింది. ఇది భారతీయ విద్యుత్ రంగంలో అతిపెద్ద నిధుల సేకరణగా నిలిచింది. అదానీ గ్రూప్‌కు చెందిన ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ కూడా అక్టోబర్‌లో క్యూఐపీ ద్వారా రూ.4,200 కోట్లు సమీకరించింది. వేదాంత రూ. 8,500 కోట్లు సమీకరించింది.. సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్ ఈ ఏడాది ప్రారంభంలో %ఉ్యూ% ద్వారా రూ. 4,938 కోట్ల మూలధనాన్ని సమీకరించింది. ఆసక్తికరంగా, జూలై నుంచి 42 కంపెనీలు 72,293 కోట్ల రూపాయలను సేకరించాయి. ఇది %ఉ్యూ% ద్వారా 69 శాతం మొత్తం నిధుల సమీకరణకు కారణమైంది. ఈ కాలంలో, సెన్సెక్స్ దాదాపు 79,000 స్థాయిల వద్ద ఫ్లాట్‌గా ఉంది. బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెప్టెంబర్ 27న తాకిన రికార్డు గరిష్ట స్థాయి 85,978.25 నుంచి 8 శాతం సరిదిద్దుకుంది. "25లో ముందుకు వెళితే, సెకండరీ మార్కెట్లు ఎలా ఉంటాయి అనే దానిపై చాలా ఆధారపడి ఉంటుంది. నిధుల సమీకరణ కోసం మార్గం సంస్థలకు అందుబాటులో ఉండేలా బూయెంట్ మార్కెట్‌లు నిర్ధారిస్తాయి" అని ఈక్వినామిక్స్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, పరిశోధనా అధిపతి జి చొక్కలింగం అన్నారు. రికార్డు ఇన్‌ఫ్లోలు, బలమైన వ్యాపార దృక్పథంతో, మార్కెట్లు, రాబోయే కొద్ది నెలల్లో దాదాపు రూ. 1.5 ట్రిలియన్ల క్యూఐపిని పెంచే అవకాశం ఉందని గోయెల్ చెప్పారు. "పట్టణం %-% ఉత్తమ వేలం పూర్తి స్వింగ్‌లో ఉన్నట్లు అనిపిస్తుంది-"వస్తువులు" (వ్యాపారాలు) గతంలో కంటే మరింత ఆశాజనకంగా కనిపిస్తున్నాయి" అని ఆయన చెప్పారు.

**రూ. 6వేల కోట్లను కోరుతున్న**

ముంబైకి చెందిన రియల్ ఎస్టేట్ మేజర్ గోద్రెజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ షేర్ల క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ.6,000 కోట్లను సమీకరించనుంది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం , సూచిక ఇష్యూ పరిమాణం దాదాపు 23.1 మిలియన్ షేర్లు, ఈక్విటీ షేరుకు రూ. 2,595 సూచిక ఆఫర్ ధరతో జారీ చేయబడుతుంది. ప్రీ-ఇష్యూ బాకీ ఉన్న ఈక్విటీ షేర్ క్యాపిటల్ 8.3 శాతం ఉంటుంది. షేర్ల లాక్-అప్ వ్యవధి 30 రోజులు ఉండనుంది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ అనేది మూలధనాన్ని పెంచే సాధనం, ఇది ప్రధానంగా భారతదేశంలో, దక్షిణాసియాలోని ఇతర ప్రాంతాలలో ఉపయోగిస్తారు.. క్వాలిఫైడ్ ఇన్నిట్యూషనల్ ప్లేస్మెంట్ అనేది భారతదేశంలోని లిస్టెడ్ కంపెనీలు ఈక్విటీ షేర్లు, పూర్తిగా లేదా పాక్షికంగా కన్వర్టిబుల్ డిబెంచర్లు లేదా క్వాలిఫైడ్ వివరాలను వెల్లడిస్తుంది.. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ అనేది మూలధనాన్ని పెంచే సాధనంగా పేర్కొంటారు.. అనేది మార్కెట్ రెగ్యులేటర్‌లకు చట్టపరమైన వ్రాతపనిని సమర్పించాల్సిన అవసరం లేకుండానే లిస్టెడ్ కంపెనీలకు మూలధనాన్ని సమీకరించడానికి ఒక మార్గంగా పేర్కొంటారు. దీని ద్వారా లిస్టెడ్ కంపెనీ ఈక్విటీ షేర్‌లను పూర్తిగా, పాక్షికంగా మార్చగలిగేలా జారీ చేయవచ్చు.



## సెక్రటరీ చేతిలో మోసపోయిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్

ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటి మాజీ సెక్రటరీ వేదికా శెట్టిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ బిల్లులను తయారు చేసినందుకు ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మే 2022 నుంచి ఆగస్ట్ 2024 మధ్య వేదికా శెట్టి రూ.76 లక్షలు విలువ గల నకిలీ బిల్స్ ను తయారు చేసి, ఆ బిల్స్ పై ఆలియా భట్ సంతకాలు తీసుకుని వాటిని తన క్లోజ్ ఫ్రెండ్స్ అకౌంట్స్ లోకి ట్రాన్స్‌ఫర్ చేశారు వేదికా శెట్టి. ఈ రెండేళ్లలో వేదికా శెట్టి అక్షరాలా రూ.76 లక్షలను దుర్వినియోగం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఈ విషయంపై ఆలియా భట్ టీమ్ ఈ ఏడాది మొదట్లో కేసు నమోదు చేయగా, కేసు ఫిర్యాదైన తర్వాత నుంచి గత కొన్ని నెలలుగా ఆమె పరారీలో ఉన్నారు. మొత్తానికి పోలీసులు 5 నెలల పాటూ వెతికి వేదికా శెట్టిని బెంగుళూరులో అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో హాజరుపరిచాక అటు పిమ్మట వేదికా శెట్టి పోలీసులు జులై 10 వరకు కస్టడీకి తరలించారు. ప్రస్తుతం ఈ విషయంలో దర్యాప్తు కొనసాగుతంది. వేదికతో పాటూ ఈ కేసులో ఇన్వాల్వ్ అయిన ఇతర వ్యక్తులపై కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వేదికా శెట్టి చేసిన మోసం బయటికొచ్చాక ఆలియా తల్లి సోనీ రజ్దాన్ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఆలియా భట్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆమె ఆల్ఫా మూవీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాలో ఆలియాతో పాటూ శార్వరి వాఘ్ కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇది కాకుండా లవ్ వార్ మూవీలో కూడా ఆలియా నటిస్తున్నారు. వీటితో పాటూ మరికొన్ని సినిమాల కోసం కథలు వింటూ ఆలియా బిజీగా ఉన్నారు.

## మళ్లీ విలన్‌గా మారుతున్న యంగ్ హీరో!




అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా మందాడిలో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. విభిన్నమైన కథలని ఎంచుకుంటూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. కథాబలమున్న సినిమాలతో నటుడిగా ప్రశంసలతో పాటు వరుస సక్సెస్‌లని సొంతం చేసుకుంటూ యంగ్ హీరోల రేసులో తనదైన పంథాలో దూసుకుపోతున్నాడు. షార్ట్ ఫిలింస్‌తో కెరీర్ ప్రారంభించి క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హీరో ఫ్రెండ్ పాత్రలతో ఆకట్టుకుంటూ వచ్చిన సుహాస్ %-%కలర్ ఫోటోతో హీరోగా అరంగేట్రం చేయడం తెలిసిందే. కెరీర్ ప్రారంభం నుంచి కథాబలమున్న సినిమాలని ఎంచుకుంటూ హీరోగా తన ప్రత్యేకతని చాటుకుంటున్నాడు. రీసెంట్‌గా కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పుకప్పురంబు సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుహాస్ త్వరలో 'ఓ భామ అయ్యో రామ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రాము గోదాల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా జూలై 11న థియేటర్లలోకి రాబోతోంది. దీనితో పాటు మరో రెండు సినిమాలు కేబుల్ రెడ్డి, ఆనందరావు అడ్వెంచర్స్‌లలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సుహాస్ మరో సారి విలన్‌గా కనిపించడానికి రెడీ అయిపోయాడు. గతంలో హిట్2లో సైకో విలన్‌గా నటించి ఆశ్చర్యపరిచిన సుహాస్ మరోసారి విలన్ అవతారం ఎత్తబోతున్నాడు. అది కూడా ఓ కమెడియన్ మూవీ కోసం. వివరాల్లోకి వెళితే.. విడుదలై సినిమాతో హీరోగా మారిన తమిళ కమెడియన్ సూరి హీరోగా మందాడి పేరుతో ఓ తమిళ మూవీ రూపొందుతోంది. ఇందులో సుహాస్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన 'ఓ భామ అయ్యో రామ 'ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుహాస్ వెల్లడించాడు.అభిమానుల సపోర్ట్‌తో తమిళ సినిమా 'మందాడి'లో విలన్‌గా పరిచయం అవుతున్నానని, ఇదే తన తొలి తమిళ సినిమా అని వెల్లడించాడు. అంతే కాకుండా ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న హీరోయిన్ మాళవిక తన స్నేహితుల క్రష్ అని తెలపడం విశేషం. ఇటీవల మందాడి ఫస్ట్ లుక్‌ని విడుదల చేయడం దానికి ప్రేక్షకుల నుంచి భారీ స్థాయిలో ఆదరణ లభించడం తెలిసిందే. హిట్ 2లో సైకో విలన్‌గా షాకింగ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన సుహాస్ తమిళ మూవీ మందాడిలోనూ అదే తరహాలో ఆకట్టుకుని శభాష్ అనిపించుకుంటాడేమో వేచి చూడాల్సిందే.

## వర్షాలుంటే అలా..లేకపోతే ఇలా!




పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన 'హరిహరవీరమల్లు' రిలీజ్ కు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. జులై 24న గ్రాండ్ గా రిలీజ్ అవుతుంది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం పనులు కూడా మొదలయ్యాయి. వీరమల్లును వీలైనంతగా జనాలకు ఎక్కించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారు? అన్నది ఇంత వరకూ క్లారిటీ లేదు తొలిసారి రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో తిరుపతిలో నిర్వహించాలని సన్నాహాలు చేసారు. అధికారికంగా ప్రకటన కూడా చేసారు. కానీ వాయిదా పడటంతో మళ్లీ ఆ చర్చ జరగలేదు. తాజాగా మళ్లీ రిలీజ్ తేదీ ప్రకటించిన నేపథ్యంలో ప్రీరిలీజ్ వెన్యూ ఎక్కడ? అన్న చర్చమొదలైంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత రెండుప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడ లేదా? తిరుపతిలో నిర్వ హించాలనుకుంటున్నారట. ఈ విషయాన్ని చిత్ర నిర్మాత ఏ. ఎం. రత్నం తెలిపారు. విజయవాడ వేదిక అవ్వాలంటే ఆరోజు వర్షాలు పడాలి. అప్పుడే ఇన్ డోర్ వేదికగా విజయవాడ అవుతుందన్నారు. వర్షాలు లేకపోతే మాత్రం తిరుపతిలోనే ప్రీ రిలీజ్ నిర్వహిస్తామన్నారు. దీంతో ప్రీ రిలీజ్ వెన్యూ ఎక్కడ అన్నది నాలుగు రోజుల ముందు అధికారికంగా వెల్లడిస్తామన్నారు. అంటే నాలుగు రోజుల ముందు ఏపీలో వాతావరణాన్ని బట్టి వేదికగా ఎక్కడ అన్నది డిసైడ్ చేస్తారు. ఈవెంట్ కు మాత్రం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవుతారు. ఇంత వరకూ పవన్ కళ్యాణ్ ఏ ప్రచార కార్యక్రమానికి హాజరు కాని సంగతి తెలిసిందే. ప్రచారానికి సంబంధించిన వ్యవహారమంతా నిర్మాతలు...హీరోయిన్లు భుజాన వేసుకుని మోస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు మాత్రం పీకే తప్పక హాజరవుతారు. పవన్ కెరీర్ లో ఇదే తొలి పాన్ ఇండియా సినిమా అన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్ కంటే ముందే పవన్ రాజకీయాల కారణంగా పాన్ ఇండియాలో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే.

## బ్యాడాస్ ఫస్ట్ లుక్.. సిద్ధు బాయ్ ఈసారి మరింత క్రేజీగా..




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. టాలీవుడ్‌లో కంటెంట్‌ను బలంగా నమ్మే నిర్మాణ సంస్థల్లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒకటి. వరుస విజయాలతో దూసుకెళ్తున్న ఈ బ్యానర్ ఇప్పుడు మరో యంగ్ అండ్ ఎనర్జిటిక్ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బ్యాడాస్ అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మాత్రం ఓ రేంజ్‌లో వైరల్ అవుతోంది. '**If middle finger was a man** అనే క్యాప్షన్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో సిద్ధు సిగరెట్ వెలిగించుకుంటూ కనిపించారు. చుట్టూ మీడియా కెమెరాలు, అటిట్యూడ్‌తో ఆయన లుక్ అంతా అటెన్షన్‌ను దక్కించుకుంది. టైటిల్ డిజైన్, క్యాప్షన్ ప్రెజెంటేషన్ చూస్తుంటే ఇది సాధారణ కథ కాదనే స్పష్టమవుతోంది. టైటిల్ బోల్డ్ గా ఉండటమే కాకుండా, సినిమా సబ్జెక్ట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటుందని సినీ జనాలు అంటున్నారు.ఈ సినిమాకు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'కృష్ణ అండ్ హిజ్ లీల'తో సిద్ధు జొన్నలగడ్డ బ్లాక్‌బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే జోడీ మళ్లీ కలవడంతో అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ సినిమాలో పర్సనాలిటీ మీద పంచ్‌లు పడితే.. ఈసారి హై వోల్టేజ్ రేంజ్ లో ఉంటుందనే భావన క్రియేట్ అవుతోంది. ఈ సినిమాకి కథను సిద్ధు, రవికాంత్ ఇద్దరూ కలిసి రాసినట్టు సమాచారం. కథ, కథనాల్లోనే కాదు.. ప్రెజెంటేషన్‌లోనూ వినూత్నంగా ఉండే ప్రయత్నం చేస్తున్నారని టీమ్ చెబుతోంది. బడా నిర్మాణ సంస్థలు సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం 2026లో విడుదల కానుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది. సిద్ధు జొన్నలగడ్డ గతంలో డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ సినిమాలతో మంచి సక్సెస్ అందుకున్నారు. ఆ తరువాత వచ్చిన జాక్ మాత్రం ఆశించిన రిజల్ట్ ఇవ్వలేదు. ఇప్పుడు 'బ్యాడాస్'తో తన మార్క్‌ని మళ్లీ ప్రూవ్ చేసుకోవాలని సిద్ధు చూస్తున్నారు. టిల్లు ఫ్రాంచైజీ తరువాత వస్తున్న మూడో సినిమా కావడం, మాస్ స్టైలిష్ లుక్‌తో రాబోవడం విశేషం. మొత్తంగా, 'బ్యాడాస్' మొదటి లుక్ తోనే బజ్‌ను పెంచేలా చేసింది. పోస్టర్‌లో చూపించిన కాన్సెప్ట్, టైటిల్, డిజైన్ అన్ని గట్స్ ఉన్నవిగా కనిపిస్తున్నాయి. ఇకపై ఒక్కో అప్డేట్‌తో సినిమా ప్రమోషన్ రేంజ్ పెరిగే అవకాశం ఉందనే చెప్పాలి.

## భాగ్య శ్రీ అందుకు వెయిటింగ్..?



కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. విజయ్ కింగ్ డం తో పాటు రామ్ తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటిస్తున్న భాగ్య శ్రీ ఈ రెండు సినిమాలతో తెలుగులో పాపులారిటీ సంపాధించాలని చూస్తుంది. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ఈ నెల చివరన రిలీజ్ అవుతుంది. ఈ సినిమా పై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ రోల్ కూడా ఇంప్రెస్ చేస్తుందని అంటున్నారు. సినిమాలో ఆమె విజయ్ గర్ల్ ఫ్రెండ్ గా కనిపిస్తుంది. ఇప్పటికే సినిమా నుంచి వచ్చిన హృదయం లోపల సాంగ్ సూపర్ హిట్ అయ్యింది. అంతేకాదు విజయ్ తో భాగ్య శ్రీ లిప్ లాక్ కూడా సూపర్ హిట్ అయ్యింది. భాగ్య శ్రీ తెలుగులో చేసిన తొలి సినిమా మిస్టర్ బచ్చన్ నిరాశపరచింది. ఆ సినిమా ఫ్లాపైనా అమ్మడికి అవకాశాలు వెల్లువలా వచ్చాయి. ఐతే టాలీవుడ్ లో తొలి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఉంది భాగ్య శ్రీ. అది విజయ్ కింగ్ డమ్ తోనే సాధించాలని చూస్తుంది. కింగ్ డమ్ ప్రమోషనల్ కంటెంట్ చూస్తే తప్పకుండా హిట్టు పడేలా ఉంది. ఐతే ఈ సినిమాతో నిజంగానే హిట్టు పడితే భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. కింగ్ డం మాత్రమే కాదు రామ్ సినిమాతో కూడా భాగ్య శ్రీ యూత్ ఆడియన్స్ కి మరింత దగ్గర కానుంది. ఈ రెండు సినిమాలు అనుకున్న రేంజ్ సక్సెస్ పడితే భాగ్యానికి ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. భాగ్య శ్రీ మాత్రం ఈ సినిమాల మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సినిమాల్లో యాక్టింగ్ తో పాటు గ్లామర్ విషయంలో కూడా వెనక్కి తగ్గని భాగ్య శ్రీ కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాల్లో గ్లామర్ షోతో కూడా అలరిస్తుందని తెలుస్తుంది. హిట్టు పడకపోతేనే అమ్మడు ఈ రేంజ్ ఫాం కొనసాగిస్తుంటే ఇక సూపర్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీ పంట పడినట్టే అని చెప్పొచ్చు.

## షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?




ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు. షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని.ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్ టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే.సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని. మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

## వీరమల్లు.. కింగ్డమ్ తో థియేటర్లు కళకళలాడుతాయా..?

ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు. సినిమాను థియేటర్ లో చూసే ఆడియన్స్ సంఖ్య రోజు రోజుకి తగ్గుతుంది. అందుకే సినిమాను ప్రేక్షకులకు చేరవేసేందుకు మేకర్స్ బీభత్సమైన ప్రమోషనల్ యాక్టివిటీస్ ప్లాన్ చేస్తున్నారు. ఈమధ్య వచ్చిన కుబేర తో కాస్త థియేటర్లు సందడిగా కనిపించాయి. మళ్లీ లాస్ట్ వీక్ సినిమాలేవి మెప్పించలేదు. మళ్లీ థియేటర్లు కళకళలాడాలంటే హిట్టు బొమ్మ పడాలి. ఈ నెల 24న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు వస్తుంది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వీరమల్లు సినిమాపై ట్రైలర్ ఇంకాస్త అంచనాలు పెంచింది. క్రిష్ మొదలు పెట్టిన ఈ సినిమాను జ్యోతి కృష్ణ పూర్తి చేశాడు. సినిమా ట్రైలర్ ముందు వరకు పెద్దగా బజ్ లేదు కానీ ట్రైలర్ రిలీజ్ తర్వాత సినిమా పై క్రేజ్ ఏర్పడింది. ఈ సినిమాతో పవర్ స్టార్ ఫ్యాన్స్ హంగామా థియేటర్ల దగ్గర ఒక రేంజ్ లో ఉండబోతుందని చెప్పొచ్చు. ఇక ఈ సినిమా తర్వాత ఈ నెల చివరి రోజున అంటే జూలై 31న విజయ్ దేవరకొండ కింగ్ దం వస్తుంది. గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో తెరకెక్కిన కింగ్ డమ్ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కూడా సినిమాపై భారీ హైప్ తెచ్చింది. ఈ సినిమా తప్పకుండా విజయ్ కి హిట్ ఇచ్చేలా ఉంది. సో ఈ సినిమా కూడా థియేటర్ల దగ్గర ఆడియన్స్ సందడి కనిపించేలా ఉంది. ఈ రెండు సినిమాల మేకర్స్ మాత్రం వారి సినిమాల ఫలితాల మీద చాలా నమ్మకంగా ఉన్నారు.

Printed and Published and Owned by Dr. K. HARINATHAREDDYon behalf of Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMAArcade, Raj Theater Road, Kurnool 518004, Kurnool Dist., Andhra Pradesh, Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940, e-mail: sreechakratelugu@gmail.com